Prajalakshyam Telugu Daily
# ప్రజాలక్ష్యం
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి
సంపుటి: 15 | సంచిక: 308 | కరీంనగర్ | శనివారం 22 మార్చి, 2025 | పేజీలు: 12 | వెల: 2.00

## బెట్టింగ్ యాప్ కేసు కొట్టేయండి: శ్యామల

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : బెట్టింగ్ యాప్‌ల కేసులో యాంకర్ శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్ వేశారు. దీనిపై కోర్టులో విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే.సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకుప్రచారంచేసిన కేసులోటీ-వీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ రీతూచౌదరిలను పంజాగుట్ట పోలీసులు నిన్న సుదీర్ఘంగా విచారించిన విషయం తెలిసిందే.

## ప్రజాప్రతినిధులపై కేసులపై హైకోర్టు విచారణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం విచారించింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ

8లో

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

### బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు
# ప్రజల ప్రయోజనాలు పట్టవు

- ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంచికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరనినిలదీశారు.ఈకాంగ్రెస్, బీజేపీలకుఎప్పటికీఓట్లు,సీట్లేముఖ్యం.తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

### ప్రారంభమైన
# పదో తరగతి పరీక్షలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

- ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్పే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చారని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నారు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం

8లో

### ఉగాది నుంచి
# తెల్లరేషన్ కార్డు దారులకు సన్నబియ్యం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21: రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒక్కొక్కరికీ

8లో

# బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడని చ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితవు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే

8లో



## ఐదవ రోజుకు చేరిన 'గోదావరి కన్నీటిగోస'

# మహా పాదయాత్ర

## అడుగడుగునా 'కోరుకంటి'కి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సిద్దిపేట, మార్చి 21 : ఎండిన గోదావరి నదితో రైతులు, ప్రజలు సాగునీరు.. తాగునీరులేక పడుతున్న కష్టాలను, కడగండ్లను దారి పొడవునా ప్రజలకు వివరిస్తూ రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గోదావరిఖని టు ఎర్రవల్లి వరకు చేపట్టిన 180 కిలో మీటర్ల 'గోదావరి కన్నీటి గోస' మహా పాదయాత్ర శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. సిద్దిపేటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, అపర భగీరథుడు కేసీఆర్ పాలనలో గోదావరి నిండుకుండలా రైతులకు, ప్రజలకు అన్ని కాలాలు



సాగునీరు, తాగునీరు అందించిందని అన్నారు. మోసపూరిత హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్ ను బదనాం చేయడానికే కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని మరమ్మత్తులు చేపట్టడం లేదని ఆరోపించారు. అనంతరం రామగు ండం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయ కులు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో వెంటరాగా పాదయాత్ర ప్రజ్ఞా పూర్ వరకు సాగింది. ఈ యాత్రకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, కోరుట్ల మాజీ ఎమ్మె ల్యే, జగిత్యాల జిల్లా బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి కల్వ కుంట్ల విద్యాసాగర్ రావు, గజ్వేల్ ఇంచార్జి ఒంటేరు ప్రతాపరెడ్డి సంఘీభావం ప్రకటించి స్వాగతం పలికారు. శనివారం ఎర్రవల్లి వర కు చేరుకునే పాదయాత్ర మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి ముగించనున్నారు.

## పెద్దల మెప్పు కోసమే గోదావరి గోస యాత్ర



### ప్రజల దృష్టిని మరల్చడానికే బీఆర్ఎస్ నాయకుల తాపత్రయం

### కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకుల ఆరోపణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 21 : బీఆర్ఎస్ పెద్దల మెప్పు కోసమే గోదావరి గోస యాత్రయని, రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల దృష్టిని మరల్చడానికే బీఆర్ఎస్ నాయకుల తాపత్రయమని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కౌటం సతీష్, ఎన్ఎస్ యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ కుమార్ ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కాసుల కోసం కక్కుర్తిపడడం మూలంగానే నాణ్యత లోపించి మేడిగడ్డ బీటలు వారడం జరిగిందని అన్నారు. పాపం బీఆర్ఎస్ చేసి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లాలనే పిచ్చి ప్రయత్నంతో గోదావరి గోస యాత్ర చేపట్టారని అన్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్ట్ తో తెలంగాణ రాష్ట్రానికి ఏవిధంగానూ ఉపయోగం లేదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి భారమని కాగ్ నివేదికనే స్పష్టంగా చెప్పడం జరిగిందని వెల్లడించారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కు వచ్చిన క్రాక్స్ మూలంగా ప్రమాదం ఉందని నిపుణులు చెప్పిన మేరకే నీటిని సముద్రంలోకి వదలడం జరిగిందని తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ ను నింపకుండా రివర్స్ పంపింగ్ చేయడం సాధ్యపడదు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం నీటిని రివర్స్ పంపింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో రాష్ట్రానికి ఆర్థికభారం తప్ప, రైతులకు కూడా ఎలాంటి ప్రయోజనం లేదని ఇటీవల స్పష్టం కావడం జరిగిందన్నారు. కాళేశ్వరం నీరు లేకుండానే మొన్న రైతులు రికార్డు స్థాయిలో పండించిన వరి పంటనే సాక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. గోదావరి ఎండడానికి కారణం వారేనని ప్రజలందరికీ తెలుసని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సహేతుకంగా అన్ని ఆధారాలతో చర్చించడానికి తాము సిద్ధమని ప్రకటించారు. ప్రజల పక్షాన పోరాడే నాయకులయితే అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి దగ్గరకు సమస్యను తీసుకెళ్ళకుండా.. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్ళడం ఏమిటని ప్రశ్నించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు బైరిమల్ల రాజ్ కుమార్, దుర్గాప్రసాద్, ఈగ ప్రశాంత్, అల్లి శంకర్, చొప్పరి శ్రీనివాస్, దూళికట్ట సతీష్, నజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త ఓటరు నమోదు చేసుకోవాలి

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, మార్చి 21 : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్త ఓటర్ నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్ ప్రఫుల్ దేశాయి కోరారు. అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్ నమోదు కార్యక్రమం గురించి నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శు క్రవారం సమావేశాన్ని అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి లు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నిండిన వారు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, కొత్తగా ఓటరు నమోదు చేసుకొనువారు, తప్పుల సవరణ చేసుకొనేవారు, డబుల్ ఓటర్ నమోదు సవరణ చేసుకొనేవారు, స్థల మార్పిడి చేసుకొను వారు, చనిపోయిన వారి ఓటు తొలగి ంపుకు సంబంధించి ఫామ్ -6, ఫామ్ -7, ఫామ్ -8 ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియను ఆన్ లైన్ ద్వార నమోదు చేసుకోవచ్చునని వారు తెలిపారు. ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటేశ్వర్లు కరీంనగర్ ఆర్డిఓ కే.మహే శ్వర్, ఏవో సుధాకర్ కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, టీడిపి, బీఎస్పి పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, మార్చి 21 : నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో అంబేద్కర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్, ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్ పూల్ ఆధునికరించారు. క్రీడా పాఠశాల లో యోగా కేంద్రం నిర్మించారు. జిమ్నాస్టిక్స్, యోగ, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చారు. క్రీడాకారులకు వసతులు, సౌకర్యాలు కల్పించారు. ఆధునికరించిన తర్వాత స్విమ్మింగ్ పూల్, క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇక్కడ సౌకర్యాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ వద్ద ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలని సూచించారు. స్పోర్ట్స్ స్కూల్ వద్ద విద్యార్థుల కోసం ఎటువంటి సౌకర్యాలు అవసరం ఉన్నా సమకూర్చాలని ఆదేశించారు. యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. ఈ సందర్భ ంగా కరీంనగర్ ప్రాంతీయ పాఠశాల విద్యార్థుల అథ్లెటిక్స్, యోగ, జూడో, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



### ఆహార వ్యర్థాలు, చెత్తను యంత్రాలతో

## ఎరువును తయారు చేయవచ్చు

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, మార్చి 21 : ఆహార వ్యర్థాలు, చెత్తను చిన్న యంత్రాలు, పరికరాల ద్వారా ఎరువును తయారు చేయవచ్చని పలువురు కంపెనీ ల ప్రతినిధులు పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కళాభారతిలో ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ ప్రదర్శనను శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి నుండి వెలువడే ఆహార వ్యర్థాలు, తడి, పొడి చెత్తను ఎరువుగా మార్చే యంత్రాలు, పరికరాలను ఇక్కడ ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల నుండి, హైదరాబాద్ నుండి వచ్చిన వివిధ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చెత్తను ఎరువుగా మార్చే పరికరాల గురించి వివరించారు. జిల్లా కలెక్టర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి ఈ ప్రదర్శనకు హాజర య్యారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించా రు. పి.పి.టి ప్రదర్శనను లైవ్ డెమోను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి అపార్ట్మెంట్ల నుండి వెలువడే ఆహార వ్యర్థాల ద్వారా చిన్న పరికరాలతో ఎటువంటి ఖర్చు లేకుండా చెత్తను ఎరువుగా మార్చవచ్చని అన్నారు. వచ్చిన ఎరువును మొక్కల సంరక్షణకు వినియోగించుకోవచ్చని, తద్వారా ప్రకృతిని సంరక్షించిన వారమవుతామని అన్నారు. వివిధ ప్రాంతాల్లో చెత్తను ఎరువుగా మారుస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి పాల్గొన్నారు.

## కమీషనరేట్ పరిధిలో నూతన ఎస్సైల నియామకం

(ప్రజాలక్ష్యం బ్యూరో)

కరీంనగర్, మార్చి 21 : ఇటీవల జరిగిన బదిలీల్లో కరీం నగర్ కమిషనరేట్ పరిధిలోని నూతనంగా రామడుగు ఎస్సైగా కె.రాజు, గంగాధర ఎస్సైగా బి.వంశీకృష్ణ చొప్పదండి ఎస్సైగా యం.సురేందర్‌లను నియమి ంచారు. కాగా శుక్రవారం చొప్పదండి, గంగాధర, రామడు గు ఎస్సైలు శుక్రవారం బాధ్య తల స్వీకరించారు. అనంతరం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలంను మర్యాదపూ ర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు.





# తప్పుడు లెక్కలు.. అవాస్తవాలు

### బడ్జెట్‌పై నిప్పులు చెరిగిన హరీష్ రావు

(ప్రజాలక్ష్యం బ్యూరో)

హైదరాబాద్, మార్చి 21 : మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ లెక్కలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 'కాంగ్రెస్ బడ్జెట్లు అవాస్తవిక అంచనాలు అని గతంలోనే చెప్పాను. కానీ వారు కాదు పొమ్మన్నరు. గత ఏడాది బడ్జెట్ 2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. రివైజ్డ్ ఎస్టిమేషన్ లో 27 వేల కోట్లు తక్కువ చేసి చూపించారు. సీఎం రేవంత్ రెడ్డి అయితే 60 వేల నుంచి 70 వేల కోట్లు తక్కువగా వస్తాయని చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేసారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచలేదు. 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా స్పష్టంగా చెప్పింది. మళ్లీ వీరిరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారు' అని హరీష్ రావు ప్రశ్నించారు. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వివిఎల్ఆర్వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఎక్కడ్కైనా ఉంటే చూపాలని భట్టి విక్రమార్క గారిని కోరుతున్నాను.

లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళల్ని మోసం చేసిందనందుకు క్షమాపణలు చెప్పాలని మా డిమాండ్. ఈ ఏడాది కాలంలో కూల్చిన ఇండ్లే తప్పా రాష్ట్రంలో కట్టిన ఇల్లు ఒక్కటన్నా ఉందా? వీరీ మధిరల ఒక్క ఇల్లన్న కట్టిన్రా, చూపిస్తరా భట్టిగారు. కాంగ్రెస్ చెప్పినట్లు నాలుగున్నర లక్షలు కాదు కదా, ఈ 16నెలల కాంగ్రెస్ పాలనలో 4 ఇండ్లన్న కట్టలేదు. వీరీరుండడం వల్ల రూపాయి ఎక్కువ వస్తదని ఆశ పడ్డరు. కానీ వీరీరు ఉన్నది తీసేసారు. ఎస్సీ, ఎస్టీలకు అదనంగా లక్ష రూపాయలు ఇస్తామన్నది ఏత్తేసారు. దళితులను, గిరిజనులను ఈ ప్రభుత్వం మోసం చేసింది.



## కోరుకొప్పుల కుటుంబానికి గౌడ సంఘాల నేతల పరామర్శ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, మార్చి 21 : రామగుండం కార్పొరేషన్ పరిధి జనగామ గ్రామంలో మృతి చెందినకోర కొప్పుల రాజలింగం గౌడ్ కుటుంబాన్ని శుక్రవారం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్, సంఘం రాష్ట్ర ఫౌండర్ సింగం సత్తయ్య గౌడ్, సీనియర్ జర్నలిస్టు కోల లక్ష్మణ్ గౌడ్ లు రాజలింగం గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజలింగం గౌడ్ కుమారులు డాక్టర్ కోర కొప్పుల శ్రీధర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## కుమార్, ప్రసాద్ గౌడ్ కుటుంబాలకు పరమార్శ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, మార్చి 21 : అంతర్గాం మండలం పెద్దన్నపేట గ్రామానికి చెందిన మెరుగు కుమార్ గౌడ్, బండి ప్రసాద్ గౌడ్ గత ఐదు రోజుల క్రితం మట్టి బూడిది లారీలు ఢీకొని మృతి చెందారు. శుక్రవారం సర్వాయి పాపన్న కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్, సంఘం వ్యవస్థాపకులు సింగం సత్తయ్య గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, సింగం కిరణ్ గౌడ్, మహేష్ గౌడ్ బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు.

అనంతరం మాట్లాడుతూ కుమార్ గౌడ్ ప్రసాద్ గౌడ్ కుటుంబాలకు మట్టి లారీల కాంట్రాక్టర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు కోటి రూపాయల మొత్త పరిహారం అందించాలని సారయ్య గౌడ్ సత్తయ్య గౌడ్ కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యాయపర పోరాటంతో పాటు రాష్ట్రస్థాయి గౌడ సంఘాల నేతలతో పాటు స్థానిక గీతా కార్మికులతో కలిసి పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రకటించారు



## ప్రముఖ బేకరీ, స్వీట్ షాపులకు 20వేల జరిమానా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 21 : పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ఎఫ్ఏసీ కమీషనర్ జె.అరుణశ్రీ ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని పలు బేకరీలు, స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్న ఒక బేకరీ, మరొక స్వీట్ షాపు నుండి రూ.20 వేలు జరిమానాగా వసూలు చేశారు. అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయి%శీ%చినా, నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకార%శీ% చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

# మనిషిని మూర్ఖంగా మారుస్తుంది మూఢ నమ్మకం






### మనిషిని మనిషిలాగా ఉండనివ్వదు
### మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి
### డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జమ్మికుంట, మార్చి 21 : మూఢ నమ్మకం మనిషిని మూరంగా మారుస్తుందని, మనిషిని మనిషిలాగా ఉండనివ్వదని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పేర్కొన్నారు. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు గ్రామంలో చేతబడి బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేరలో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సారథ్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది.

హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ.మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు.

ఈ కార్యక్రమములోఎంపీడీఓ బీమేష్ జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి డాక్టర్ రాజేష్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితీ కార్యదర్శి విష్ణు, ఏఎన్ఎంఎస్ సౌందర్య, హైమావతి, మనోవికాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, రాజమ్మ, రాజేశ్వరి, సువర్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్, మార్చి 21 : పదవ తరగతి బోర్డు పరీక్షలు ప్రారంభం కావడంతో జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్, సోన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.

కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావ్, అధికారులు పరమేశ్వర్, తహసీల్దార్ లు మల్లేష్, రాజు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహాల తొలగింపుపై ఎంపీకి ఫిర్యాదు

### తొలగించవద్దంటూ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన ఎంపీ వంశీకృష్ణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



గోదావరిఖని టౌన్, మార్చి 21 : రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను కొంతమంది ప్రభుత్వాధికారులు తొలగిస్తూ దళిత వ్యతిరేకులుగా మారుతున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణకు ఫిర్యాదు చేశారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది, ఆటంకం లేకుండా ఉన్న కొత్త కూరగాయల మార్కెట్ వద్దగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేశారని, ఎంపీకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందున్న, రామగుండం మజీద్ టర్నింగ్ వద్దగల అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేసేందుకు అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ దళిత వ్యతిరేకులుగా మారుతున్నారని ఎంపీ వంశీ కృష్ణకు ఫిర్యాదు చేశారు. దళిత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో లెదర్ ఇండస్ట్రీని ఏర్పాటు చేస్తే దానిని చేపల చెరువుగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఎంపీ వంశీ స్పందించారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో.. ప్రధానంగా గోదావరిఖనిలో అంబేద్కర్ విగ్రహాలను తొలగించవద్దంటూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు లేఖ రాసారు. ఎంపీకి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, పాల రాజేశం, బత్తుల శంకర్, ఇరుగురాల కిష్టయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. దళిత వ్యతిరేక అధికారుల తీరుపై మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని కూడా కలిసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు.



## సీఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21 : రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, రామగుండం నియోజకవర్గ సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. సింగరేణి కార్మికుల సమస్యలు, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు, రామగుండం పారిశ్రామికాభివృద్ధి, పట్టణ ప్రగతి, రోడ్లు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవల విస్తరణవంటి అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మక్కాన్ సింగ్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అసెంబ్లీలో చర్చలు జరపడం, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తదితరులున్నారు.



## సంక్షేమాధికారులతో సమీక్షా సమావేశం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 21 : సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్లలో పని చేస్తున్న గైర్హాజర్ ఉద్యోగుల గురించి, సిఎంపిఎఫ్ నామినేషన్లు, పెండింగ్ కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై అన్ని గనుల సంక్షేమాధికారులు, పర్సనల్ అధికారులతో డిజిఎం పర్సనల్ దేవరకొండ కిరణ్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్జీ-1 ఏరియాలోని కార్మికులకు సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబంధిత సమస్యలు, ట్రాన్స్ఫర్, విధులకు గైర్హాహాజరవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు, హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన ప్రణాళికలు, సిఎంపిఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు, క్వార్టర్ అలాట్మెంట్, కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలు, ఉద్యోగులకు చెందవలసిన సంక్షేమ సదుపాయాలు, బెన్ఫిట్స్ గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఇంకా ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ సారంగపాణి, హనుమంత రావు, సంక్షేమ అధికారులు రవీందర్, గణేశ్, ఇక్బాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా జడ్జికి కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కమిషనర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మార్చి 21: కోర్టు భవనాల ఆస్తి పన్ను బకాయి మొత్తం చెల్లించినందుకు జిల్లా జడ్జి లక్ష్మీ శారదకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గత కొంతకాలంగా కోర్టు భవనాల యొక్క ఆస్తిపన్ను బకాయి ఉండడంతో ఈ విషయాన్ని జిల్లా జడ్జి లక్ష్మీ శారద దృష్టికి మున్సిపల్ అధికారులు తీసుకెళ్లగానే తక్షణమే స్పందించి 1, కోటి70 లక్షల 42 వేల 046 రూపాయలు మున్సిపల్ అధికారులకు చెల్లించారు. బకాయిలు చెల్లించుటకు సహకరించిన కోర్టు సిబ్బందికి మున్సిపల్ సిబ్బంది వార్డు ఆఫీసర్ ప్రహ్లాద్, ఆర్ఐ భవానికి మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ న్యాయస్థానం ఆస్తి పన్ను బకాయి 2004 నుండి బకాయిలు ఉండడంతో జిల్లా జడ్జి లక్ష్మీ శారద దృష్టికి తీసుకెళ్లామని వెంటనే స్పందించి బకాయి మొత్తం కోర్టు చెల్లించిందని తెలిపారు. చెల్లింపులను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలు తమ విధిగా ఆస్తిపన్ను నీర్ణీత సమయంలో చెల్లించాలని ఆయన కోరారు. కోర్టు భవన బకాయి ఆస్తిపన్ను చెల్లించుటకు సహకరించిన కోర్టు సిబ్బందికి జిల్లా జడ్జ్ లక్ష్మి శారద స్పందించి ఇంత పెద్ద మొత్తంలో మున్సిపల్ కార్యాలయానికి పన్ను చెల్లించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు..

### అదనపు కలెక్టర్ డి.వేణు
### తొలి రోజు 99.87% మంది విద్యార్థులు హాజరు

(ప్రజాలక్ష్యం బ్యూరో)



పెద్దపల్లి , మార్చి 21: జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలం లోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

# యాంటీ ఇండియా టెర్రరిస్టుల గుండెల్లో టెర్రర్

ఎప్పుడు ఎవడొస్తాడో తెలియదు! ఎలా వేసేస్తాడో అర్థం కాదు! వారి చావు ఎంత ఘోరంగా ఉంటుందో అస్సలు ఊహించలేరు. వారి నేల మీదే క్షణాల్లో ఖతమైపోతున్నారు. టెర్రర్ ఎటాక్స్‌ని ప్లాన్ చేస్తున్న టెర్రరిస్టులందరి గుండెల్లో ఇప్పుడు టెర్రర్ మొదలైంది. పాకిస్థాన్ ఉగ్ర వాదులకైతే కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఎక్కడున్నా ఎంత రహస్య ప్రదేశంలో దాక్కున్నా వారి చావు వారిని వెతుక్కుంటూ వచ్చేస్తోంది. ఒక్కొక్కరి ప్రాణాలు తీసేస్తోంది. గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో వరుసగా హతమవుతున్నారు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులు. మొన్నటికి మొన్న కుల్ భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనకున్న మతపెద్ద హతమయ్యాడు. ఇప్పుడు 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి అయిన హాఫీజ్ సయీద్ మేనల్లుడు అబూ కతల్ పాకిస్థాన్‌లోనే ఖతమయ్యాడు.కొన్నాళ్లుగా గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది భారత వ్యతిరేక శక్తులను ఖతం చేస్తున్నారు. లేటెస్ట్‌గా ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడైన హాఫీజ్ సయీద్ మేనల్లుడు అబూ కతల్ హతమయ్యాడు. తన అనుచరులతో కాన్వాయ్‌లో వెళ్తుండగా ఒక్క సారిగా గుర్తు తెలియని వ్యక్తులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో అబూ కతల్‌తో పాటు అతని బాడీగార్డ్స్ కూడా చనిపోయారు. నిత్యం పాకిస్థాన్ ఐఎస్ఐ నీడలో సంచరించే అబు కతల్‌ని ఇలా లేపేయడం హాట్ టాపిక్‌గా మారింది. హాఫీజ్ సయీద్, అబూ కతల్ హిట్ లిస్టులో ఉన్నారని ఐఎస్ఐకి తెలుసు. వాళ్లను పదేళ్లుగా జాగ్రత్తగా కాపాడుతూ వస్తుందనే సమాచారం ఉంది. అబూ కతల్‌కి ఐదు మారు పేర్లు ఉన్నాయి. హాఫీజ్ సయీద్.. లష్కరే తోయిబాకి చీఫ్ అయినా తన మేనల్లుడైన అబూ కతల్‌ని చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా నియమించాడు. ప్లాన్ హాఫీజ్ వేస్తే దానిని అమలు చేసేది అబు కతల్.లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ కతల్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్నాడు. 2023లో రాజోరి జిల్లాలో జరిగిన ఉగ్ర దాడి, 2024 రియాసి జిల్లాలో జరిగిన బస్సు దాడిలో పాల్గొన్నాడు అబూ కతల్. ఇవి మాత్రమే కాదు జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు ఇతనే బాధ్యుడు. అందువల్ల ఎన్ఐఏతో పాటు ఇండియన్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల హిట్ లిస్టులో ఉన్నాడు. 2024 జూన్ 9న రియాసి జిల్లాలో శివకోరి గుహలో ఉన్న శివాలయాన్ని దర్శించుకు నేందుకు వెళ్తున్న హిందూ యాత్రికుల బస్సుపై దాడి చేశారు.అబూ కతల్ నాయకత్వంలో జరిగిన ఈ దారుణమైన దాడిలో 9 మంది పౌరులు మరణించారు. 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడి తర్వాత రియాసి జిల్లాలో కొత్త భయాందోళన మొదలైంది. 2023 జనవరిలో రాజోరి జిల్లాలోని దంగ్రీ గ్రామంలో నలుగురు ఉగ్రవాదులు ప్రవేశించి పౌరులని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారు. ఈ ఉగ్రదాడిలోనూ అబూ కతల్ పాత్ర ఉంది. ఈ దాడిలో ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు.జమ్మూకశ్మీర్ సరిహద్దు గ్రామాల్లోని యువకులకు డబ్బు ఆశ చూపి లష్కరే తోయిబాలోకి రిక్రూట్ చేస్తున్నాడు అబు కతల్. అదొక్కటే కాదు మైనారిటీ సమాజానికి చెందిన పౌరులని, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని ఎటాక్స్ చేయడంలో అబూ కతల్ పాత్ర ఉంటుంది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, బోర్డర్ దాటి చొరబడటం, పౌరులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం, అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించడం లాంటివన్నీ అబూ కతల్ కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. వీటన్నింటిపై లోతైన దర్యాప్తు తర్వాత ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో ముగ్గురు పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా కమాండర్లు ఉన్నారు. అందులో అబూ కతల్, సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్, మహమ్మద్ ఖాసిం ఉన్నారు.జమ్మూకశ్మీర్‌ని అస్థిరపరిచేందుకు దాడులు ప్లాన్ చేయడం, పాకిస్థాన్ నుంచి వచ్చే సూచనల్ని అమలు చేయడం లాంటివి చేయడంలో ఇతనిదే కీలకపాత్ర. అలాంటి అబూ కతల్ ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమవడంతో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరా టంలో ఓ ముఖ్యమైన పరిణామానికి నాంది పలుకుతుందనే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయ్. పాకిస్థాన్ టెర్రరిస్టులకు, ఖలిస్థాన్ వేర్పాటు వాదులందరికీ ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల భయం పట్టుకుంది. ఇదంతా కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. కొన్ని నెలలుగా నడుస్తున్న వ్యవహారమే. ఇప్పటికే ఈ తరహాలో చాలా మంది హతమయ్యారు. ఇక ముందు కూడా ఇది కొనసాగుతుందనే సంకేతా లిస్తున్నారు.ఊరు లేదు పేరు లేదు స్ట్రాంగ్ ఎవిడెన్స్ లేదు. ఉగ్ర వాదులను ఏరిపా రేస్తున్న గుర్తు తెలియని వ్యక్తుల జాడ కూడా తెలియట్లేదు. ఎవరు చంపేస్తున్నారో అస్సలు అర్థం కావట్లేదు. ఇదంతా మూడు నాలు గేళుగా జరుగుతున్న వ్యవహారమే. ఇప్పటికే ఇలాంటి హత్యలు చాలానే జరిగాయ్. సిరీస్ ఆఫ్ ఈవెంట్స్‌ని చూశాక ఇప్పుడిప్పుడే అందరిలోనూ అనుమానం కలుగుతోంది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులందరినీ ఒకరి తర్వాత ఒకరిని హతమారుస్తున్నారు గుర్తు తెలియని వ్యక్తులు. ముఖ్యంగా భారత్‌కు శత్రువులుగా ఉన్న వాళ్లు, ఇండియా హిట్ లిస్టులో ఉన్న వాళ్లంతా విదేశాల్లో హతమైపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేస్తుండటంతో చాలా మంది ఉగ్ర వాదులు పాకిస్థాన్‌లోని రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నారు. లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన వాళ్లు కూడా గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యారు. భారత వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న ఎందరో తీవ్రవాదులు, ఖలిస్థానీ ఉగ్రవాదులంతా ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారు. లష్కరే తోయిబాకు చెందిన అబ్దుల్ సలామ్ భుట్టావి, జియార్ రెహమాన్, అబూ ఖాసిం, ముఫ్తీ ఖైజర్ ఫరూక్, సర్దార్ హుస్సేన్ లాంటివాళ్లంతా పాకిస్థాన్ గడ్డ మీదే హత్యకు గురయ్యారు. ఇక.. జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్ర వాదులు దావూద్ మాలిక్, షాహిద్ లతీఫ్, అతని సోదరుడు హారిస్ హాషిమ్, జహూర్ మిస్త్రీ కూడా పాక్ నేల మీదే ప్రాణాలు కోల్పో యారు.నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హతమయ్యాడు. అతనే కాదు ఖలిస్థాన్ ఉగ్రవాదులుగా పేరున్న సుఖ్దూల్ సింగ్, రిపుదామన్ సింగ్ కూడా కెనడాలోనే హత్యకు గుర య్యారు. అవతార్ సింగ్ లండన్‌లో మర్డర్ అయ్యాడు. పరంజిత్ సింగ్, హర్వీందర్ సింగ్ సంధూ లాహోర్‌లో గుర్తుతెలియని వారి చేతి లో చనిపోయారు. ఇక భారత్‌లో ఉగ్రదాడులకు పాల్పడిన బషీర్ అహ్మద్ పీర్, సయ్యద్ ఖలీద్ రజా, ఎజాజ్ అహ్మద్ లాంటోళ్లంతా చనిపోయారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఎఅ-814 హైజాకర్లలో ఒకరైన మిస్త్రీ జహూర్ ఇబ్రహీంని కూడా కరాచీలో కాల్చి చంపారు. 2022 నుంచి ఇప్పటివరకు ఇదే తరహాలో చాలా మంది ఉగ్రవాదులు, భారత వ్యతిరేక శక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఈ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్ని కనిపెట్టేందుకు భారత ప్రభుత్వం ఎన్నో ప్రయ త్నాలు చేస్తోంది. ఇదే సమయంలో ఉగ్రవాదులంతా హత్యకు గురవడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఉన్న అను మానాలు, ఆరోపణల మేరకు పాకిస్థాన్ సైన్యం ఎంత రక్షణ కల్పించినా ఏ ఉగ్రవాది కూడా సేఫ్‌గా లేడనే విషయం అర్థమవుతోంది. ఇందుకు వరుసగా జరుగుతున్న ఉగ్రవాదుల ఏరివేత ఎపిసోడ్లే బిగ్ ఎగ్జాంపుల్. ఏదో ఒకరోజు వాళ్లంతా గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో బలైపోక తప్పదంటున్నారు. ఎంత సెక్యూరిటీ ఉన్నా వాళ్లంతా సురక్షితంగా లేరనే విషయం తెలుస్తోంది. ఎక్కడున్నా ఎలాంటి చోట దాక్కున్నా ఎంత సేఫ్‌గా ఉన్నామని అనుకున్నా ఏదో ఒక రోజు చావు వాళ్ల దాకా వెళ్తుందనే విషయం ఇప్పటికే అర్థమై ఉంటుందంటున్నారు.

# కుటుంబాలలో స్త్రీల బాధలకు కారకులెవ్వరు...?

భర్తల, అత్త, మామ, ఆడబిడ్డల ప్రవర్తన తో పాటు కూతురు తన అత్తగారింట తన పట్ల జరుగుతున్న అన్యాయాలను అక్రమా లను అత్యాచారాలను తల్లిదండ్రులకు చెప్పుకొని తన అత్తగారింట్లో కాపురం చేయలేనని తన జీవితానికి ప్రమాదమని ఘోషించిన చెవిన పెట్టక నీకు అత్తగారిల్లు శరణ్యం.. నీవు భర్తను విడిచి పుట్టింటికి వస్తే మా పరువు పోతుంది అని చెప్పి తిరిగి అత్తగారిం టికి ఆమెను పంపించి, ఆమెను చావు దెబ్బలు కొట్టిన పట్టించుకోక చివరకు వారు చంపితే బోరున ఏడ్చే తల్లిదండ్రుల తప్పు కాదా? పెళ్లి కాగానే తమ బాధ్యత అయిపోయిందని ఆలోచించే ఆడపిల్ల తల్లి దండ్రులది తప్పు కాదా?". భర్త నీచుడైనా, దుర్మార్గుడైనా, దుష్టుడైనా అతని తోడే నీ జీవితమని.. ఆడపిల్లకు చిన్నప్పటినుండి పాఠాలునోరు పోసి సాగనంపే తల్లిదండ్రులు తప్పు కదా? స్త్రీలను సామాజిక, శాసన పరమైన, ఆర్థికపరమైన, సాంస్కృతికపరమైన సమస్యలు వేధిస్తున్నాయి.



### సామాజిక సమస్యలు

స్త్రీని కేవలం సంతానాన్ని కనటానికి సాధనంగా పరిగణించే సమాజం మనది. స్త్రీలను చిన్నచూపు చూడడం, వారిని లైంగికం గా వేధించడం, పని ప్రదేశాలలో ఆఫీసులలో, ఇతర ప్రదేశాల్లో స్త్రీలపై దూసుకు ప్రవర్తన కొనసాగుతోంది. స్త్రీల సమ్మతి లేకుండా వారి శరీరాలను తాకడం, వారి గురించి బూతు కూతలు కూయ డం, వారికి చికా కలిగించే మాటలు మాట్లాడడం, పాటలు, ఈలలు వేయడం, వారిని పట్టిపీడించడం, వారి పొందును కోరడం, అందుకు సమ్మతించమని వారిని బెదిరించడం, చివరకు వారిపై హత్యాచారాలు చేయడం సమాజంలో తరచుగా జరుగుతు న్నాయి. దీనిని అరికట్టడం పౌరులందరి బాధ్యత. స్త్రీల పట్ల వేధింపు, లైంగిక వేధింపు సామాజిక సమస్యలుగా రూపొందు తున్నాయి.

### శాసనపరమైన సమస్యలు

శాసనాలు స్త్రీల శ్రేయస్సుకు స్త్రీలహోదాకు వ్యక్తిత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయి. పురుషుడు పరాశిని మానభంగం చేస్తే తప్పు.. కానీ ఇంట్లో తనతో పాటు కాపురం చేసే భార్యను మాన భంగం చేస్తే ఏ శిక్ష లేదు.. అది నేరం కాదు.. భర్త మరొక స్త్రీతో లైంగిక సంబంధం పెట్టుకుంటే.. ఆ స్త్రీ మీద భార్య నేరా లోపల చేయుడానికి వీలు లేదు. ఇలా అన్యాయమైన శాసనాల వల్ల స్త్రీలకు అనేక సమస్యలు ఉంటున్నాయి. శాసనాల మార్పుకు ప్రయత్నాలు చేయడం, శాసనాల అమలులో స్త్రీలకు న్యాయస్థానా లలో సహాయం చేయడం వంటివి చేస్తే స్త్రీలకు ఈ చిక్కులు ఉండవు.

### ఆర్థికపరమైన సమస్యలు

నిరుద్యోగం సమాజాన్ని వెంటాడుతున్నది. స్త్రీలు నేడు అన్ని వృత్తులు చేస్తున్నప్పటికీ.. సమాన వేతనాలు పొందడం లేదు. పురుషుల వేతనాలలో, స్త్రీల వేదనాలలో తేడా ఉంది.

### సాంస్కృతిక సమస్యలు

స్త్రీలను గురించిన ఆలోచనలలో మార్పు రావాలి. నేను నీకన్నా గొప్పవాడిని....నీవు ఇల్లాలుగా ఉండాలి... నేను కోరినప్పుడు నువ్వు తల్లివి కావాలి.. నీకేమీ తెలియదు.. నేనే నీకు యజమానిని.. నీ సంపాదన నీ ఆదాయం అన్నింటి పైన నాదే సర్వాధికారం... ఈ మాటల వల్ల, భర్తల ప్రవర్తన వల్ల స్త్రీలు మానసిక వేదనను అనుభవిస్తున్నారు.. వారి వ్యక్తిత్వాలు చిదిమి వేయబడుతున్నాయి.

**రాజలింగు మోతె**
అడ్వకేట్
న్యాయ సహాయ,సామాజిక అవగాహన కేంద్రం సఖ్యత - కుటుంబ సలహా మధ్యవర్తిత్వ కేంద్రం
9676761221




# కాళేశ్వరం చతికిలపడుతోందా...! పడేస్తున్నారా...?

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21 : నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారి పర్యవేక్షణలో రెండు అడుగులు కుంగిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మళ్లీ కట్టాలని అంటున్న ఈ తరుణంలో తెలంగాణలో వ్యవసాయ రంగానికి, తాగునీటికి ఇబ్బందికరంగా మారే పరిస్థితులు వచ్చే అవకాశముందని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ శాసన సభలో ప్రకటన చేయడం చర్చకు దారితీసింది.అంటే కాళేశ్వరం గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నట్లేననే ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెరలేపారు. అయితే ఆ ప్రకటన ఏ సందర్భంలో చేశారు. ఎందుకు ఒక ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేయించిందనే విషయమై సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన ప్రధాన బ్యారేజీ మూడు గేట్లు కుంగిపోవడంతో ప్రమాదకరమని భావించి, గద్దెనెక్కిన కొన్ని రోజుల వ్యవధిలోనే బ్యారేజీలో ఉన్న నిలువనీటిని పూర్తిగా విడిచిపెట్టారు. ఇది తొందరపాటు చర్య అని బీఆర్ఎస్ తీవ్రంగా ప్రభుత్వంపై విరుచుకుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కుట్ర పూరితంగా వ్యవహరించిందని, మూడు గేట్లు కుంగిపోవడం వల్ల జరిగే నష్టం ఏమిలేదని, వాటిని మరమ్మతు చేస్తే సరిపోతుందని బీఆర్ఎస్ నాయకులు నెత్తినోరు మొత్తుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పిలువబడే ఈ ప్రాజెక్టు ఇలాగే కొనసాగితే అపర భగీరథుడని కేసీఆర్ పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని, లేనిపోని ఆరోపణలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారమని ఆరోపించారు. అయితే ఒకవైపు ఈ విషయమై ట్రిబ్యునల్ ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన వారందరినీ ప్రశ్నించే ప్రక్రియ నడుస్తుండగా, మరోవైపు ఈ ప్రాజెక్టు గేట్ల మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి నిలువ చేయకుంటే సాగు, తాగు నీటి సమస్యలు తలత్తే అవకాశాలు ఉన్నాయని తన అభిప్రాయం వ్యక్తం చేసింది.ప్రాజెక్టు ఎత్తిపోతల మూలంగా గోదావరి ఎగువ ప్రాంతంలో





నీటి సమస్య లేకుండా జలకళ ఉట్టిపడింది. అలాగే భూగర్భ జలాలు పెరిగి సాగుకు సమస్య లేకుండా చేశాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు చతికిల పడడంతో నీరు ఎతిపోసే అవకాశం లేకుండా పోవడంతో జలశయాల్లో నీటి మట్టం రోజురోజుకు తగ్గుముఖం పట్టడం వల్ల ఆందోళనకు కారణమవుతోంది. గత రబీ, ఖరీఫ్ సీజన్లలో నీటి సమస్య పెద్దగా కనిపించలేదు. ప్రస్తుత రబీకి పంట పొలాలకు నీరందించడమే కాకుండా తాగునీటికి కూడా సమస్యగా పరిణమించవచ్చని భావిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు పడుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ప్రస్తుతం వేసవి కాలంలో సమస్యలు తలత్తే అవకాశాలున్నాయని, అందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకరించాలని ముందస్తు శాశనసభ వేదికగా ఒక ఎమ్మెల్యే ద్వారా దీనికి సంబంధించి ఒక ప్రకటన విడుదల చేయడం వెనుక ఆంతర్యం బోధపడుతోంది. ఈ ప్రకటన ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుందనే ప్రచారానికి ఊతమిచ్చినట్లైంది. ఇప్పటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు లోపభూయిష్టమని, పనికిరాని ప్రాజెక్టు కట్టి ప్రజల నెత్తిన అప్పుల భారం మోపారని, ప్రాజెక్టు ఆగిపోయినా అనుకున్న స్థాయిలో సాగుతో పాటు ఎక్కువ దిగుబడి వచ్చిందని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు శాశనసభ సమావేశాల్లో ఒక ఎమ్మెల్యేతో ఇలాంటి ప్రకటన చేయించడానికి కారణాలేమై ఉంటాయని చర్చ మొదలయ్యింది. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం మూలంగా సాగుబడి ఎక్కువైందా, తాగునీటి సమస్య పూర్తిగా లేకుండా పోయిందా అనే విషయం మళ్లీ చర్చకు దారితీసిందిఅయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం, ఎత్తిపోతల ద్వారా ప్రధాన జలాశయాలను నీటితో నింపడమనే ప్రక్రియతో ఎక్కడ చూసినా జలకళ కనిపించిన మాట వాస్తవమే. కాని శ్రీపాదసాగర్ (ఎల్లంపల్లి), శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు దిగువ కాళేశ్వరం ప్రాజెక్టు కింద భాగం వరకు కొత్తగా ఒక్క ఎకరానికి ఈ ప్రాజెక్టు మూలంగా నీరు అందలేదని ఆయా ప్రాంతాల రైతులు చెబుతున్నారు. ఎకబిగిన వరుసగా నీటిని ఎత్తిపోసే ప్రక్రియలో తమ భూములకు నీరు అందించాలనే ఆలోచన పాలకులు చేయలేదని ఆరోపించారు. కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే కాలువల ద్వారా నీరందించారని, తమ ప్రాంతంలో కనీసం కాల్వల నిర్మాణం చేయలేదని అంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అద్భుతమే కాని తమకు మాత్రం ఈ ప్రాజెక్టు వల్ల ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు అభిప్రాయపడ్డారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

## - మండలి వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి21 : 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏంళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేమనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.



# పరీక్షలు బాగా రాయండి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, మార్చి 21 : పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలోని గంజ్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగి ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణం గా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు ఇచ్చి సజావుగా అన్ని పరీక్ష లు జరిగేలా మానటరింగ్ చేయాలన్నారు. పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు.



# సొసైటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, మార్చి 21 : రంగారెడ్డి జిల్లా బుద్వేల్ గ్రామ పరిధిలో కేటాయించిన 15 ఎకరాల స్థలంలో రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెడ్డి హాస్టల్, విద్యాసంస్థల భవన సముదాయాల పనులను వేగవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం బుద్వేల్ లో 13.63 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నిర్మాణాల పనులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలను ఓడిఎఫ్ నిధుల కింద మంజూరు చేయడం జరిగిందని, మిగతా మూడు కోట్ల 63 లక్షలు సొసైటీ తమ వాటాగా నిధులు విడుదల చేసిందని తెలిపారు.పనులు గత కొంత కాలంగా నిలిచిపోవడానికి గల కారణాలను సంబంధిత కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.తదుపరి కాంట్రాక్టర్ పనులు చేయ కుండా నిలుపుదల ఎందుకు చేశారో తెలపాలని కలెక్టర్ అన్నారు. ఇప్పటికైన పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి, ఎడ్యుకేషనల్ సోసైటీ అధ్యక్షులు వెంకట్ రంగారెడ్డి, సెక్రటరీ మోహన్ రెడ్డి, ఈఈ పంచాయతీరాజ్ రామకృష్ణ, డి.ఈ ఖలీముద్దీన్ తదితర రెడ్డి సంఘ సభ్యులు, రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును ఆమోదింపజేయడం అభినందనీయం

## పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ధర్మపురి, మార్చి 21 : అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేయడం అభినంద నీయమని ధర్మపురి నియోజకవర్గం లోని వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, విశ్వకర్మ సంఘం జిల్లా నాయకుడు పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ వ్యాఖ్యానించారు.గతంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసోపేతమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ సర్కార్ తీసుకుందని అభినందించారు.అన్ని రాజకీయ పార్టీలు అనివార్యంగా అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతునివ్వాల్సి వచ్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపట్టి,అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింప చేసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమని ఆయన వెల్లడిరచారు. బీసీ బిల్లు ఆమోదంపై తెలంగాణ రాష్ట్ర యావత్ బీసీలంతా కాంగ్రెస్ సర్కారుకు రుణపడి ఉంటామని ఉద్ఘాటించారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 21 : పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , ఆధ్వర్యంలో నిర్వహించిన దావత్-ఇ-ఇఫ్తార్ కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు, ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు.

ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు గొప్ప వరం - రాజీవ్ యువ వికాసం

## మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి, మార్చి 21 : కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు గొప్ప వరం లాంటిదని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు కేంద్రాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఈ దేశ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగ లేకపోయినా స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో, కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు ఆదేశాను సారం రాజీవ్ యువ వికసం పథకం దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా వుందన్నారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డులో రాజేందర్ నగర్ జాంఖాన్ గూడెం చౌరస్తాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో దరఖాస్తులను ఆన్ లైన్ చేసుకోవడం కోసం దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు 75 శాతం యూనిట్లలో ఎవరికి నైపుణ్యం ఉన్న పథకాన్ని వారు అప్లై చేసుకోవాలని, మీ ఆర్థిక బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. ఉదిత్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సహకారంతో రాజీవ్ యువ వికాస పథకం గత రెండు రోజుల క్రితం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ప్రతి సంవత్సరం ఇన్కమ్ సర్టిఫికేట్ రెగ్యులర్ గా ఉండాలి కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకులకు ఇన్కమ్ సర్టిఫికెట్ ఇబ్బందులు లేకుండా తాహసిల్దారు చూడడం కోసం ఆర్డీవో తో ప్రత్యేకంగా మాట్లాడుతామని తెలిపారు. యువతకు అందుబాటులో ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించామని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు, క్యాస్ట్, ఇన్కమ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో సంబంధించిన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, గోపే శివ, ఎండి ఇఫ్తాకార్, సిరిపంగ నాగరాజు, కూర శివకుమార్, ఎండి అఖిల్, చందుపట్ల విశ్వేశ్వరరావు, కడారి నరేష్, బత్తుల బాబు, కూర నాగేందర్, మహిళా సంఘం సభ్యురాలు ఇట్టబోయిన పావని, ఇట్టబోయిన భాను తదితరులు పాల్గొన్నారు

# పరీక్షలు పూర్తయ్యేంతవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టరు గౌతం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 21 : జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గౌతం అధికారులు ఆదేశించారు. దుండిగల్ మండలంలోని మల్లంపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు సౌకర్యాలు ఉన్నాయా అని ఎంఈఓను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టరు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని కలెక్టరు తెలిపారు. అదే విధంగా స్కూలులో ఎంత మంది విద్యార్థులున్నారని, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబులు ఉన్నాయా అని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. దుండిగల్ మండలంలో మొత్తం ఎన్ని ఉన్నత పాఠశాలలు ఉన్నాయని అడిగారు. కంప్యూటర్ ల్యాబ్ ను రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసారని ఎంఈఓ తెలుపగా, ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయని, ఇన్ స్ట్రక్టర్ ఉన్నారా అని అడిగారు. విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు ఏవిధంగా నిర్వహిస్తున్నారని కలెక్టరు ప్రశ్నించగా, వారానికి రెండు క్లాసుల చొప్పున ప్రతి సెక్షన్ వారికి కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తున్నామని ఎంఈఓ బదులిచ్చారు.

అనంతరం శామీర్ పేట మండలంలోని తూంకుంటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టరు సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు వ్రాయడాన్ని కలెక్టరు తనిఖీ చేసారు. కలెక్టరు స్కూల్ యాజమాన్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో దుండిగల్ తహాసీల్దారుస మతీన్, శామీర్ పేట తహాసీల్దారు యాదగిరిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష రాస్తూ అస్వస్థకు గురైన విద్యార్థికి వైద్యం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, మార్చి 21 : పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి పరీక్ష రాస్తున్న నందన్ వర్మ అనే విద్యార్థిని వాంతులు చేసుకొని అస్వస్థకు గురైంది. అంతర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్కు సమాచారం ఇవ్వడంతో వెంటనే పరీక్షా సెంటర్ కి వచ్చి వైద్యం అందించారు. నందన్ వర్మ పరిక్ష రాసే వరకు అక్కడి వేచి ఉండి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి తగిన వైద్య సేవలతో పాటు విద్యార్థి తిరిగి పరీక్షలు రాసేందుకు కోలుకునేలా చేశారు.



సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించిన డాక్టర్ ఉదయ్ కిరణ్ కుమార్ కు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



# పక్షుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేయించండి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆదిలాబాద్, మార్చి 21 : ప్రపంచ అటవీ దినోత్సవంని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ను పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ శుక్రవారం ఎస్పీ ఆఫీసులో కలుసుకొని బర్డ్ ఫీడర్ని బహూకరించారు. రోజు రోజుకు భూతపం పెరగడం, అడవులు, ప్రకృతి వనరులు అంతరించిపోవడం జరుగుతుందని అనేక పక్షి జాతులు కూడా అంతరిస్తున్నాయి అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవులదే అని అన్నారు. వేసవిలో పెరిగే ఉష్ణోగ్రతల వల్ల, నీరు దొరకక అనేక పక్షులు చనిపోతున్నాయని పోలీస్ స్టేషన్ లలో పక్షుల కోసం, మూగ జీవాల కోసం నీటి తోట్టెలు, పక్షులకు బర్డ్ ఫీడర్ లు, పక్షి గూళ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.



# ప్రతి గూడెంలో రోడ్డు వేసే బాధ్యత తీసుకుంటా

## ఆడే గజేందర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆదిలాబాద్, మార్చి 21 : ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 14 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్ నుండి అయ్యప్ప ఆలయం వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజక వర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు.మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఆయన వెంట మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, ఇచ్చోడ వ్యవసాయ శాఖ అధ్యక్షులు సత్యవతి కోటేష్, జల్కెజాకు, బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా, యువజన మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ కాంత్ ప్రవీణ్, బూతి లక్ష్మణ్, గణేష్, కోటేశ్, చొలె ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



# సాంప్రదాయాన్ని పెంపొందించే పండుగ

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి,

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 21 : సంస్కృతిని, సాంప్రదాయాన్ని పెంపొందించేవే పండుగలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ డివిజన్ లో మైనార్టీ చైర్మన్ మహమ్మద్ అమీర్ సుల్తాన్ మీర్జా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెలంగాణ స్టేట్ వర్క్ బోర్డ్ చైర్మన్ అజ్మత్ తుల హుస్సేని తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ పండుగ యొక్క ఇఫ్తార్ వేడుకలలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మన దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతిని, సాంప్రదాయాన్ని పెంపొందించేవే పండుగలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ మెంబర్ ముజీబ్ ఖాన్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉస్మాన్ అహ్మద్ ఖాన్, ఇంచార్జ్ మేడ్చల్ మల్కాజ్గిరి మైనారిటీ డిపార్ట్మెంట్ హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్, రషీద్ బేగ్, రషీద్, కూన రఘుగౌడ్,128 డివిజన్ అధ్యక్షులు పండరి, పల్వార్ రెహమాన్ కుత్బుల్లాపూర్ మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారు

- ఆ పార్టీని తాము గుర్తించడం లేదు
- భవిష్యత్తులో మాకు ప్రధాన పోటీ బీజేపీనే
- ప్రాజెక్టుల పేరుతో అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ దోచుకుంది
- కేటీఆర్ సూర్యాపేటకు వచ్చుడు దండగ
- నోటికి వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోం
- జగదీష్ రెడ్డికి ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయో కూడా తెలవదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపాటు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నల్లగొండ, మార్చి 21 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నల్గొండలోని కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ప్రజల నుంచి వచ్చిన నాయకుడు కాదని తండ్రి చాటు కొడుకని ఎద్దేవ చేశారు. రాజకీయాల గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజకీయాలలో అంచలంచెలుగా ఎదిగి సీఎం స్థాయికి వచ్చాడని అన్నారు. కెసిఆర్ దొంగ దీక్షలు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత దళితుడిని సీఎం చేస్తానని, తానే సీఎం అయ్యాడని అన్నారు. ఇక్కడి ప్రజల త్యాగాలు చూసి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చిందని, 11 స్థానాలలో డిపాజిట్ కోల్పోయిందని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నేతలకు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ లను విమర్శించే అర్హత లేదని అన్నారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకుందని ధ్వజమెత్తారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి పేద ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఫోన్ టాపరింగ్ లో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ లను దేశానికి రప్పిస్తున్నారని అన్నారు. వారు వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎక్కడికక్కడ పరారు అవుతారని, కెసిఆర్, కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ నేతలు జైలుకెల్లాక తప్పదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగదీష్ రెడ్డి వేల కోట్లకు పడగలేత్తాడని విమర్శించారు. కేటీఆర్ సూర్యాపేటకు వచ్చుడు దండగని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడో ప్రజల విశ్వాసం కోల్పోయిందని, కెసిఆర్ కేటీఆర్ ల మాటలు ఎవరు నమ్మడం లేదన్నారు. గత ఎన్నికల్లో జగదీష్ రెడ్డి దోచుకున్న సొమ్ముతో కొద్దిపాటి తేడాతో గెలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సేక్యులర్ పార్టీ అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. దీంతో ఏఐసిసి అధ్యక్ష పదవి మల్లికార్జున్ ఖర్గే కు, పిసిసి అధ్యక్ష పదవి బీసీ అయిన మహేష్ కుమార్ గౌడ్, స్పీకర్ పదవి గడ్డం ప్రసాద్ కు, డిప్యూటీ సీఎంగా బట్టి విక్రమార్కకు వచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో కెసిఆర్, కేటీఆర్లకు తప్ప ఎవరికీ పదవులు రావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విస్మరించిన ప్రాజెక్టులన్నిటికీ నిధులు కేటాయించి పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు.

# పరీక్షా కేంద్రాలను వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, మార్చి 21 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో గల పరీక్ష కేంద్రంలే జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను, పరీక్షా రాయడానికి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఉండవలసిన కనీస సదుపాయాలు, అత్యవసర మెడికల్ సేవల గురించి పర్యావేక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 10వ తరగతి పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 అమలులో వుంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీ చేసి, మూసివేయించడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.



# ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

## - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 21: రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి మొదలు నుంచి చివరి వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ఒక నమ్మకం, భరోసా కలగాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా పోలీసులకు సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని జాతీయ, రాష్ట్ర రహదారులలో 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు, చనిపోయిన వారి వివరాలు, ప్రమాదానికిగల కారణాలు, ప్రమాదాల నివారణకు తీసుకొన్న చర్యలు, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీస్, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా రోడ్డు సేఫ్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పోలీస్ అధికారులు, వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్ ను పవర్ గూగుల్ మ్యాపింగ్ ద్వారా సీపీకి వివరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి స్పాట్స్ సందర్శించి, ప్రమాదాలకు సంబంధించిన కారణాలు గుర్తించి, నివారణకు కృషి చేయాలన్నారు. రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులపై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపి సూచించారు. తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామాలను సందర్శించి, ప్రతి విషయం తెలుసుకోవాలన్నారు. సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రాముఖ్యత ఇవ్వాలని, నేర నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. ప్రజల రద్దీ ఉండే ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణే కాకుండా స్నాచింగ్, రాబరీ, గంజాయి అక్రమ రవాణా, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చన్నారు. డ్యూటీ సమయంలో సిబ్బంది, అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ, జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు అనిల్ కుమార్, రాజేశ్వర రావు, సత్యనారాయణ, చంద్రశేఖర్, సతీష్ కుమార్, రమేష్ బాబు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు యుడిఐడి కార్డులు అందేలా చర్యలు

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, మార్చి 21 : అర్హులైన దివ్యాంగులకు యుడిఐడి కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో యుడిడిఐ డికార్డుల జారీపై మార్గదర్శకాలు, దివ్యంగుల సమస్యలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగులతో కలిసి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సదరం సర్టిఫికెట్ కు బదులుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి యూనిక్ డిసెబిలిటీ ఐడీ (యుడిడిఐడి) నంబర్‌ను కేటాయించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మార్చి 1,2025 నుండి దివ్యాంగుల పునరావాసం, సాధికారత కోసం డైనమిక్ వెబ్ ఎనేబుల్ సిస్టమ్‌ను రూపొందించిందని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా నూతనంగా యుడిడిఐడి కార్డులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్నవారు, నూతనంగా యుడిడిఐడి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యుడిడిఐడి కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ కార్డులు 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగులకు అందించడం జరుగుతుందని, స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల ఇంటి చిరునామాకు అందుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన దివ్యంగులకు ప్రభుత్వ పథకాల లబ్ధి, పునరావాసం, సాధికారతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం యుడిడిఐ డికార్డుల జారీ మార్గదర్శకాలపై సంబంధిత విభాగాల వైద్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, దివ్యాంగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల
- ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల, మార్చి 21 : జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీ ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం ఓటర్ నమోదు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే నేరమని, మోసపూరిత ఉద్దేశాలతో రెండు చోట్ల ఓటు హక్కు కల్గి ఉండే ఓటర్ల వివరాలు ఆదారాలతో అందిస్తే తప్పనిసరిగా విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని, లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి రాజేశ్వర్ భాజాపా పార్టీ ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్‌టీవీఎస్)

## - రాష్ట్ర కార్యదర్శిగా పల్లపు తులసిరామ్ నియామకం

## - ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, మార్చి 21 : నవతెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్ టీవీఎస్) రాష్ట్ర కార్యదర్శిగా పల్లపు తులసిరామ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ఇన్చార్జి అందించారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆలుపులేని పోరాటం చేసిన నవతెలంగాణ విద్యార్థి సంఘం ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకొని తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థి సమస్యల పైన రాజిలేని పోరాట నిర్వహిస్తున్న ఏకైక సంఘం ఎన్‌టీవీఎస్. ఈ సందర్భంగా పల్లపు తులసిరామ్ మాట్లాడుతూ నవ తెలంగాణ విద్యార్థి సంఘం,వాటి సిద్ధాంతాలు నచ్చి, ఇందులో చేరానని,విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా తను ముందుండి పోరాడుతానని అన్నారు. నవతెలంగాణ విద్యార్థి సంఘం తనకు రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చిన వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి

### - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల
### - వార్షిక తనిఖీల్లో భాగంగా భైంసా గ్రామీణ పోలీస్ స్టేషన్ రికార్డ్సను తనిఖీ





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, మార్చి 21 : అధికారులందరు విధులు సక్రమం గా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు. భైంసా రూరల్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వార్షిక తనిఖీల్లో బాగంగా తనిఖీచేశారు. మొదటగా జిల్లా ఎస్పీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం పోలీస్‌స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలిం చారు. పోలీస్ స్టేషన్‌లో పని చేసే సిబ్బంది యొక్క డ్రిల్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి శనివారం జరిగే డ్రిల్ పరేడ్ లో పాల్గొనాలని తెలిపారు. సిబ్బంది యొక్క జనరల్ కిట్‌లో ఉండే వస్తువుల వివరాలు, వాటి యొక్క ఉపయోగాలు సిబ్బందికి వివరించారు. ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలని, క్రైమ్ రేటు తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలని కోరారు. పోలీస్ అక్క, నారి శక్తి ప్రోగ్రాముల యొక్క విధులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాటిని భద్ర పరిచే విదానాన్ని పరిశీలించారు. వెనువెంటనే పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్రభుత్వ వాహనాలను వాటి రికార్డ్స్ లను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. నారి శక్తి ప్రోగ్రాంలో పాల్గొంటున్న మహిళా కానిస్టేబుల్లను ప్రోగ్రాం లో చేసే విడుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అక్క లో పాల్గొన్న మహిళా సిబ్బంది తో మాట్లాడి వారు వెళ్తున్న పాఠశాల గురుంచి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని వారికి తగిన సూచనలు చేశారు. నారి శక్తిలో పాల్గొనే సిబ్బంది బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎస్పీ వెంట ఏఎస్పీ అవినాష్ కుమార్ సి.ఐ నైలు, గోపినాథ్, ఎస్ఐలు రవీందర్, భాస్కరా చారి ప్రొబేషనరీ ఎస్ఐ సుప్రియ, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# పేద ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

### - రెండవ రోజు పేదలకు ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో
### - 1500 విలువగల 2 లక్షల రూపాయల నిత్యవసర సరుకులు పంపిణీ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, మార్చి 21 : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఇస్లాంపూర మసీదు వద్ద రెండవ రోజు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇస్లాంపుర మసీదు మౌలన బకయతుల్లా, డాక్టర్ సర్ఫరాజ్ ఖాన్ లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు తోటి వారికి సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల సేవలను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు వారు చేపట్టాలని అల్లాహుతా లను వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. వీరు ఇరువురు సోదరులు పట్టణ ప్రజలకు చేస్తున్న సామాజిక సేవలకు ఎల్లప్పుడు తమ వంతు సహాయ సహకారా లు అందజేస్తామని అన్నారు. అనంతరం మైనార్టీ వెల్ఫేర్ సొసై టీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,జిల్లా ఉపాధ్యక్షు డు ఇస్తీయాక్ అహ్మద్ లు మాట్లాడుతూ..నిరుపేద ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు ప్రతి ఏటా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు. ప్రతి ఏటా లాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ వారి సౌజన్యంతో పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు సుమారు నాలుగు లక్షలతో ఒక్కొక్కరికి రూ.1500 విలువ గల నిత్యావసర సరుకులు రెండు రోజులపాటు పంపిణీ చేశామని అన్నారు.తమ పై ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించా లన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సయ్యద్ రఫీఖ్ అహ్మద్, ఎండీ కామ్రాన్ హుస్సేన్,ఎండీ గయాజ్ అహ్మద్ ఎండీ సిరాజ్, ఎండీ.ముఖ్తార్ అహ్మద్,ఆదిల్ రాషేద్, షకీల్, ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

### - బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరగబడాలి
### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, మార్చి 21 : అనాజీపురం గ్రామంలో సిపిఎం పాలనలో గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఎర్రజెండాతోనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ అన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ చైతన్యం ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా అనాజిపురం గ్రామంలో గురువారం రాత్రి సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ అద్యక్షతన బహిరంగ సభకు ముఖ్య అతిధిగా యండి. జహంగీర్ మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కులమం, మతోన్మాదం పేరు దేశంలో ప్రజల మధ్యన అలజడలు పెంచారని ఆవేదన వెలిబుచ్చారు. దేశవ్యాప్తంగా ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యన అంతరాలను సృష్టించారని అన్నారు. మరోపక్క కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రజల పైన భారాలు మోపుతూ ధరలు పెంచడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారని అన్నారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగి ప్రజలు కనీసం రెండు పూటల తిండి తినలేని పరిస్థితులు దాపురించాయని అన్నారు. ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అర్హులంగా పేదలకు మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నదని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు ప్రభుత్వ రంగాలను కూడా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ ఎన్నికల హామీలను అమలు చేసే విధంగా తమ బడ్జెట్ లేదని ఈ పరిస్థితిలో యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమానికి, ప్రాజెక్టుల పూర్తికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని అన్నారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఇంకా కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు వనం రాజు, చింతల శివ, వడ్డబోయిన వెంకటేష్, రాహుల్ సిపిఎం మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శిలు ఏదునూరి వెంకటేష్, కడారి కృష్ణ నాయకులు ముచ్చపతి బాలయ్య, బొల్లెపల్లి స్వామి, కిషన్, నవీన్, బిక్షపతి, ప్రవీణ్, గణేష్, బాను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గొర్రెలు తిరగబడతాయ్, బూతులాపురం అనే కళారూపాలు ప్రదర్శించారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పై అవగాహన, పోస్టర్ విడుదల




(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల, మార్చి 21 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ జాతీయ అక్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మార్చి 24 తేదీన జరుగు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పైన అవగాహన కార్యక్రమాల కోసం శుక్రవారం పోస్టర్లను విడుదల చేయడం జరిగినది.. ఇందులో భాగంగా టీబి రహిత తెలంగాణ కృషికి ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని జిల్లాలో ఆరోగ్య ఆశా కార్యకర్తలు వైద్యులు వైద్య సిబ్బంది టీబీ పైనా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని టీబికి సంబంధించిన లక్షణాలు తెమ్మడితో కూడిన దగ్గు తెమడలు రక్తము జ్వరము, రాత్రిపూట చెమటలు పట్టడం బరువు తగ్గడం నీరసము చాతిలో నొప్పి ఉన్న వారందరూ ఆరోగ్య కార్యకర్తలను వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు అదే విధంగా మనజిల్లాలో ఉచిత పరీక్షలు నాణ్యమైన మందులు ఉచితంగా అందజేయపడుచున్నవి మన ప్రభుత్వ పరంగా టీబి సేవలు పూర్తిగా ఉచితంగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్నాము జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్భవ ఉప కేంద్రాల ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది.. క్షయపైన జిల్లాలో ఐదు ట్రీట్మెంట్ యూనిట్లు ఏర్పాటు చేయడము అందులో సుపర్ వైజర్లు ల్యాబ్ టెక్నీషియన్లు మొదలైన స్టాఫ్ ను నియమించడం జరిగినది అదేవిధంగా మాలిక్యులర్ పరీక్షల నిర్ధారణ కోసము సీబీఎన్ఏఏటీ మిషన్ జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసుకొనడం జరిగినది నాలుగు ట్రీట్మెంట్ యూనిట్లలో మాలిక్యులర్ టెస్టుల కోసం టిఅర్యుఇఎన్టీ మిషన్స్ ఏర్పాటు చేయడం జరిగినది ఇప్పటివరకు మన జిల్లాలో 2023వ సంవత్సరంలో 16,438 మందికి పరీక్షలు చేయడం జరిగినది అందులో 1413 మందికి టీవీ నిర్ధారణ చేసి చికిత్సలు అందించడం జరిగినది అదేవిధంగా 2024వ సంవత్సరంలో 21,212 మందికి పరీక్షలు చేసి 1278 మందికి వ్యాధి నిర్ధారణ చేసి చికిత్సలు అందించడం జరుగుచున్నది ప్రస్తుతము మన జిల్లాలో 871 క్షయ నిర్ధారణహొ చేయబడిన కేసులు ఉన్నాయి వీరికి వైద్య సిబ్బంది వైద్యుల ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుచున్నది అదేవిధంగా నిక్షే పోషణ యువజన కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వము చికిత్స పూర్తి అయ్యేవరకు ప్రతి నెల 1000 రూపాయలను క్షయ పోషణ యోజన ద్వారా పౌష్టికాహారము తీసుకోవడానికి అందజేయడం జరుగుతుంది మన జిల్లాలో ఈ సంవత్సరంలో 671 మందికి ఇవ్వడం జరిగినది అదేవిధంగా మన జిల్లాలో పెన్నిధి వాలంటరీస్‌హొ ఎన్జీవో ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ప్రధానమంత్రి క్షయముక్తి భారత్ లో భాగంగా పోషకాహార లోపం లేకుండా చేయడానికి ఇమ్యూనిటీ పవర్ పెంచడానికి దాతలను ఎన్నుకొని వారిద్వారా పోషకాహారాన్ని అందిస్తున్నాము వారి వివరములను నీ క్షయ పోర్టల్ నమోదు చేయడం జరుగుతుంది వారిని నిక్షేమిత్రాగా పిలుస్తున్నాము అదేవిధంగా ఈ సంవత్సరం మన జిల్లా నుండి మన దేశం నుండి క్షయ వ్యాధిని తీసివేద్దామని నినాదంతో ముందుకు వెళుతున్నాము కావున ప్రజలందరూ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కలిగించాలని స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటూ దేశం నుండి క్షయను నివారించడానికి చర్యలు తీసుకోవాలి అదేవిధంగా టిబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అనే నినాదంతో సిబ్బంది వైద్యులు ఎన్జీవోలు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని బిజినెస్మేన్లు స్వచ్ఛంద సంస్థలు కమ్యూనిటీ లీడర్స్ భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాలని ఆదేశించారు అదేవిధంగా జిల్లాలో క్షయ వ్యాధి పైన పరీక్షలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి అన్ని ఆరోగ్య కేంద్రాలకు పోస్టర్లను పాంప్లెన్సులు పంపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్టిఈపి డాక్టర్, ఎస్ అనిత ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కృపా వాయి ప్రోగ్రామ్ ఆఫీసర్, ప్రశాంతి డిపిఓ పద్మ డిపిహెచ్ఎన్, సురేందర్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్, వెంకటేశ్వర్లు సిహెచ్ కాంతారావు సి ఎస్ ఓ సుమన్ నీలిమ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ మరియు బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## - 30 ఏళ్ళ వర్గీకరణ పోరాటానికి దారి చూపిన కాంగ్రెస్
## - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, మార్చి 21 : 11 ఏళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీలేదని, సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్దత కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పెద్దపల్లి పట్టణం లోని చేకురాయి క్రాస్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా జెండా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ పేరు ప్రఖ్యాతులు గల 4 గురు న్యాయవాదులను నియమించి 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బలమైన వాదనలు వినిపించి 6 గురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం మేరకు రాష్ట్రంలో షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ద్వారా ఎస్సీలను 3 భాగాలుగా విభజించిన 15 శాతం రిజర్వేషన్లు వాటా తేల్చామని అన్నారు. 1930లో బ్రిటీష్ కాలంలో కుల గణన జరిగిందని, 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని తెలిపారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో చట్టబద్దత పొందేవరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికారు. 11 ఏళ్ళ పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్డీయే పాలనలో దేశం ఆర్థికంగా దివాళ తీసిందని, మోడీ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాల పేరుతో రైతులను ఢిల్లీ నడి ఒడ్డున కాల్చి చంపిన బీజేపీకి కాంగ్రెస్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1200 కోట్లు సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గ రైతులకు రు.58.62 కోట్లు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించమని తెలిపారు. యువ వికాసం ద్వారా అర్హులైన యువతకు ఉపాధి కోసం సబ్సిడిపై రుణాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సాధిస్తుంటే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కళ్ళు, చెవులు లేని గుడ్డి, చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న యాసంగిలో కూడా గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు నిరంతరం కాల్వల వెంట తిరుగుతున్నామని, పొలాలు ఎండకుండా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాది అని, యువ వికాసం పథకం ద్వారా అర్హులైన కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, మస్రత్, బూశనవేణ సురేష్ గౌడ్, సందనవేన రాజేందర్, బండారి సునీల్, ఆరె సంతోష్, కడార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, జాని, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సుధాకర్ రెడ్డి, నేత్తెట్ల కుమార్, గుజ్జుల కుమార్, ఆరగొండ రాజ్ కుమార్, రవీందర్, పరమేశ్వర్, దాసరి రాజేశం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, మార్చి 21 : సంగారెడ్డి పట్టణంలోని రిషి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్నిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. నేటి నుండి వచ్చే నెల 2 తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 122 పరీక్ష కేంద్రాలు, 22 వేల 423 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాల అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మరోసారి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులపై కేసులపై హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి

కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని ఏఏజీ కోర్టుకు తెలిపారు. విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలకు సమయం కోరారు. విచారణ వేగవంతం చేయాలని హైకోర్టు ఆదేశించిందని హరిరామజోగయ్య తరఫు న్యాయవాది తెలిపారు. మార్చి 31వరకు ఉన్న కేసుల పురోగతి తెలపాలని ఏఏజీకి ఆదేశించిన ప్రత్యేక ధర్మాసనం.. అందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# 10వ తరగతి వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, మార్చి 21 : జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యా యని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆర్బిహెచ్వి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, తహశిల్దార్ రఫతుల్లా లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా,ఆర్టిసి బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల మొదటి రోజు 9 వేల 183 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 163 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, ఒకసారి అనుత్తీర్ణులైన వారు 6 మంది హాజరు కావలసి ఉండగా ఇద్దరు హాజరయ్యారని, 99.74 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు.

**విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు**

మొదటి రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష 2 గంటల ఆలస్యంగా ప్రారంభమైందని తెలిపారు. రోజు వారిగా, ప్రశ్నాపత్రాల సెట్ల వారిగా పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలను బందోబస్తు మధ్య ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, ఆఖరి నిమిషం వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునే ప్రశ్నాపత్రాల వివరాలు ఎవరికి తెలియదని తెలిపారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్ నుండి స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించవలసి ఉంటుందని, ఈ క్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం-03015 కు తరలించే ట్రంక్ బాక్సులో రెండవ రోజు పరీక్ష సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఉన్నాయని గమనించి, పరీక్షా కేంద్రానికి రావలసిన ప్రశ్నాపత్రాలు బాక్స్ లను వెతకడంలో 1.30 గంటల సమయం పట్టిందని, ఉన్నతాధికారులు అనుమతి పొంది,పరీక్షాకేంద్రానికి తరలించి,విద్యార్థులకు ప్రశ్నాపత్రాలను అందించడంలోమొత్తం2గంటల ఆలస్యం జరిగిందని, విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు నిబంధనల ప్రకారం 3 గంటల సమయం ఇవ్వడం జరిగిందని, 2 గంటల ఆలస్యంగా పరీక్ష ప్రారంభమైనందున విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు.

# ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డు దారులకు సన్నబియ్యం

మొదటిపేజీ తరువాయి

6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

మొదటిపేజీ తరువాయి

స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు.కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు.ఖమ్మం,మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి.తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటేతెలంగాణఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

మొదటిపేజీ తరువాయి

రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్‌ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మోసం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు కోసం
# టెండర్ ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 21 : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో 50 సీసీ కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్సీ కోట కింద, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎనిమిది లక్షల బడ్జెట్ లో , సిసి కెమెరాలో ఏర్పాటు కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికోసం అర్హులైన కాంట్రాక్టర్స్ వారి దరఖాస్తులను ప్రకటన తేదీ నుండి మూడు రోజుల లోపు టెండర్ల దరఖాస్తులను జిల్లా పోలీస్ కార్యాలయం (డి.పి.ఓ) ఆసిఫాబాద్ లో ఇవ్వగలరని ఇతర వివరాలకు 87126 70523 నెంబర్ కి సంప్రదించగలరని ఎస్పి తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం టెండర్ ప్రక్రియను అత్యంత పారదర్శకతతో కొనసాగించడం, మంజూరైన బడ్జెట్లో అత్యధిక నాణ్యతా ప్రమాణాలతో పని పూర్తయ్యేలా చూసుకోవడం చాలా కీలకం అని తెలిపారు.

# తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
## - మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ సిబ్బందితో కలెక్టర్ సమీక్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, మార్చి 21 : సంగారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా, నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు , మున్సిపల్ కమిషనర్లతో కలిసి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి అవసరాలకు అనుగుణంగా తగినన్ని వాటర్ ట్యాంకులను సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యామ్నాయ నీటి వనరులను ఉపయోగించి పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని , జిల్లా లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించడమే కాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అమృత జల్ 2.0 పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు ప్రతి రోజు తాగునీరు సరఫరా చేసే విధానాన్ని, రాజంపేట ఫిల్టర్ బెడ్ను సందర్శించి వాటర్ క్లీనింగ్ ప్రక్రియ, నీటి నిల్వ వివరాలను అడిగితెలుసుకున్నారు. మిక్సింగ్, క్లోరినేషన్ ప్లాంట్ల



నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగివుండాలని అన్నారు. సంగారెడ్డి పట్టణంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా, వేసవి కాలంలో పట్టణ పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాతో పాటు పట్టణంలోని పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్, ఈఈ విజయలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ ఎన్సివికె చవాన్, మునిసిపల్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ అధికారి కృష్ణ మోహన్, ఏఈ రఘువీర్, అద్దికారి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన అభ్యర్థులు జీవితంలో నిలదొక్కుకోవాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఆసిఫాబాద్, మార్చి 21 : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల పాత కలెక్టరేట్ భవనంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ పొందిన అభ్యర్థులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను వినియోగించుకొని జీవితంలో ఎదగాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని తెలిపారు. 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ, టైప్ రైటింగ్ మెలకువలు అభ్యర్థులకు అందించడం జరిగిందని, శిక్షణలో పొందిన నైపుణ్యతతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో నిలదొక్కుకోవాలని అన్నారు. వివిధ కంపెనీలలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని, శిక్షణలో పొందిన నైపుణ్యత, పరిజ్ఞానంతో రాణించాలని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు మరిన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం సమన్వయకర్త సాయికుమార్, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ తగలకుండా తగు చర్యలు

## - మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు
## - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జనగామ, మార్చి 21 : వడ దెబ్బ తగలకుండా చేపట్టాలిసిన కార్యాచరణ మీద అన్ని మండలాలో వివిధ శాఖల కు చెందిన అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో..శుక్రవారం లింగాల ఘనపూరం ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , పరిశుభ్రత నియమాలు పాటిస్తూ.. జన సంద్రం ఉండే చోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు మండలంకి సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులను అందుబాటులో పెట్టుకోవాలన్నారు మార్చ్, ఏప్రిల్, మే.. మూడు నెలలు అతి జాగ్రత్త గా ఉండాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎస్సై,ఎంపీడీఓ, మెడికల్ అధికారి తో కలిపి టాస్క్ ఫోర్స్ కమిటీ ని నియమించామని.... వడ దెబ్బకు గురి అవుతే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. వడ దెబ్బకు ఏ ఒక్కరు గురి కాకుండా... ఏ ఏ సమయం లో బయటికి రావాలో ఎప్పటికప్పుడు ప్రజలకి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం... ఈజీఎస్ పనుల గురించి...మండలానికి ఉన్న టార్గెట్ ప్రకారంగా ఉపాధి హామీ పనులను పూర్తి చేయాలన్నారు. క్లస్టర్ లెవల్ మీటింగ్ లను ఎప్పటికప్పుడు పెట్టుకోవలన్నారు. సాగు నీరు సమస్యలు దృష్టికి రాగానే .. వెంటనే వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయి సందర్శన చేసి ... సమస్యను పరిష్కరించి వాస్తవలను రైతులకు తెలియజేయాలన్నారు. మండలంలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అవగాహన కల్పించి రాయితీ ని వినియోగించు కునేలా ప్రోత్సహించాలన్నారు. ఎవరైతే రుసుము చెల్లించారో... అట్టి వాటికి క్షేత్ర స్థాయి పరిశీలనను పూర్తి చేసి ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. టాక్స్ కలెక్షన్ ఎంత అయ్యింది అని... పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం రెడ్ నోటీస్ ను ఎంత మందికి ఇచ్చారు అని పంచాయతీ రాజ్ సెక్రెటరీ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టాక్స్తో పాటు నీటి పన్నును కూడా వంద శాతం వసూలు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి...ప్రజావాణి దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని, అలాగే ధరణి లో పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని తహసీల్దార్ రవీందర్కి తెలిపారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ రవీందర్, స్పెషల్ అధికారి హాతీరాం, ఎంపీడీఓ జలెంధర్ రెడ్డి,మెడికల్ అధికారి రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## - మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్
## - ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దానకిశోర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, మార్చి 21 : ఎల్ఆర్ఎస్-2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి, జోనల్ కమీషనర్ అపూర్వంతో కలిసి జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, జిల్లాలో అనుమతి లేని లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్-2020 పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడు రుసుము చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎఫ్ టి ఎల్, నిషేధిత భూములకు సంబంధించి ఎల్-2 లాగిన్ లో ఆప్షన్ ఇవ్వడం జరిగిందని, నూతన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రుసుము చెల్లించిన వారికి పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, మండల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్ఆర్ఎస్-2020 పథకంలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి రుసుము చెల్లింపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్టిఎల్, నిషేధిత భూములకు సంబంధించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జనగామ, మార్చి 21: ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం , జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ) జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ - అర్బన్, అర్బన్ లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ. 4569.48 కోట్లు కాగా, మూడవ త్రైమాసికానికి రూ. 3040.59 కోట్లతో 66.54 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 70.89%, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 71.35%, ప్రాధాన్యత రంగాలకు 59.31% మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.72 కోట్లకు గాను 2399.62కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.76 కోట్లు కాగా, రూ. 640.97 కోట్లు 122.38 శాతం మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్ప్రైజెస్ వ్యాపార విస్తరణ లేదా కొత్త ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు కోసం రుణాలను అందించేందుకు మేళాలను ఏర్పాటు చేయాలన్నారు వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతీ బ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

# జిల్లాలో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**- పసుపు కారం మసాలాల తయారీ కేంద్రాలు**

**- నిల్వ విక్రయ కేంద్రాలు, పలు రెస్టారెంట్లపై దాడులు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చి 21: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కారం, మసాలాల తయారీ కేంద్రాలు, నిల్వ విక్రయ కేంద్రాలు, పలు రెస్టారెంట్లపై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అనుమానిత ఆహారపదార్థాల శాంపిల్స్ ను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం జిల్లా పరిధిలోని కిష్టాపూర్, షామీర్ పేట్ లలో ఉన్న హైదరాబాద్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, సూర్య మసాలా, స్పైసెస్ లో ఆకస్మిక తనిఖీలు చేపపట్టింది. కాగా ఈ తనిఖీలో పలు ఆహార పరిరక్షణ ఉల్లంఘనలు గుర్తించడం జరిగింది. మసాలా పొడుల ఉత్పత్తి, నిల్వ విభాగాలలో తగిన విధంగా పరిశుభ్రత పాటించడం లేదని, లేబుల్ లోపాలు మసాలా ఉత్పత్తిలో ఉపయోగిస్తున్న ముడి పదార్థాలపై తగిన లేబుల్ సమాచారం లేకపోవడం, తయారైన ఆహార పదార్థాల నిల్వ పికిల్స్, అల్లం-వెల్లుల్లి పేస్ట్ వంటి పదార్థాలు పూర్తిగా శుభ్రత లేని ఫంగస్ తో కూడిన ప్లాస్టిక్ కంటైనర్లలో నిల్వ ఉంచడం బృందం గుర్తించింది. అపరిశుభ్రమైన పరిసరాలు, కలుషిత వాతావరణం నేల అస్సలు శుభ్రంగా లేకపోవడంతోపాటు కీటకాల ప్రభావిత పదార్థాలు, కీటకాలు, పురుగులు పట్టిన కొబ్బరి పొడి, ఎండుమిర్చి ముడి పదార్థాల స్టోర్ రూమ్ లో గుర్తించారు. అంతేకాకుండా రికార్డుల నిర్వహణ లోపం నిర్వహణ విభాగంలో సరైన రికార్డులు లేకపోవడాన్ని కూడా తనిఖీ బృందం గమనించింది. ఈ తనిఖీల్లో 3 లక్షల 3 వేల రూపాయల విలువైన 46.75 క్వింటాళ్ల తయారైన సెమి ఆహార పదార్థాలు, పికిల్స్, అల్లం-వెల్లుల్లి పేస్ట్ మసాలా పొడుల నిల్వను సీజ్ చేసి, లోపభూయిష్టమైన నమూనాలను ల్యాబ్‌కి పంపించడం జరిగింది. మురికిగా ఉన్న కంటైనర్లు, ఫంగస్ పెరిగిన పదార్థాలు, వాడుక తేదీలు లేకపోవడం, అధిక దుర్వాసన కారణంగా కొన్ని ఉత్పత్తులను ధ్వంసం చేయడం జరిగింది. అలాగే అపరిశుభ్రత వాతావరణం లో తుప్పు పట్టిన మిషనరీ ఉపయోగించి పలు ఆహార పదార్థాలు తయారీని జరుగుతున్నట్లు బృందం గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత సంస్థలకు తగిన నోటీసులు జారీ చేసి, అనుమానిత ఆహారపదార్థాల శాంపిల్స్ ను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. నివేదికలో కల్తీ అని నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని టాస్క్ ఫోర్స్ ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో, ఆహార భద్రతా నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని హెచ్చరించారు. అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను అధికంగా పలుమార్లు వేడి చేసిన వంట నూనెను ఆహార పదార్థాలలో వాడుతుండడం గగమనించిన బృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వ్యాపారాలలో అవకతవకలకు పాల్పడే సదరు వ్యాపారుల మీద తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా టాస్క్ ఫోర్స్ అధికారులు ఆహార నాణ్యత, మరియు ఆహార పరిరక్షణ మీద తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని, నిబంధనలు పాటించని, అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. ఇంకా ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి.రోహిత్, ఎస్.శ్రీషిక, పి.స్వాతి, ఎన్.జగన్నాథ్ లతో కూడిన బృందం పాల్గొన్నది.

# బాధిత కుటుంబాలకు మాజీమంత్రి కొప్పుల పరామర్శ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ధర్మపురి, మార్చి 21: జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామానికి చెందిన బుర్ర శంకరయ్య గౌడ్ ఇటివలే అనారోగ్యంతో మృతి చెందగా, మృతుని కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే చర్లపల్లె గ్రామానికి చెందిన శేరే సత్తయ్యకు బ్రెయిన్ చికిత్స జరగగా, ఆసుపత్రి నుండి ఇంటికి రాగా కొప్పుల ఈశ్వర్ ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, రాజారాం పల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, మాజీ వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలెంధర్ రెడ్డి, నాయకులు పడిదం నారాయణ, మేరుగు జానీ, పడిదం వెంకటేష్, జక్కుల తిరుపతి యాదవ్ తదితరులు ఉన్నారు.

# తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ధర్మపురి, మార్చి 21: తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరీక్షల నిర్వాహకులకు ఆదేశించారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జిల్లాలో 69సెంటర్ లలో ప్రారంభం కాగా జిల్లాలోని జడ్‌పిహెచ్ఎస్ బాలురు, జడ్‌పి హెచ్ఎస్ బాలికలు, సేంట్ అంథోని హైస్కూల్, సంగం లక్ష్మి బాయి బాలికల స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 12892 మంది విద్యార్థులలో 12832 మంది హాజరయ్యారని, 60 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు , టాయిలెట్ , విద్యుత్తు , వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 21: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 7,388 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తుండగా, అందుకోసం జిల్లా వ్యాప్తంగా 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం నుండి 10వ తరగతి పరీక్షలు మొదలుకాగా, విద్యార్థులు పరీక్షలను రాయడానికి ఉదయం ఎనిమిదిన్నర గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. 9 గంటల నుండి పరీక్షా కేంద్రాల గేట్లను తీసి విద్యార్థులను చెక్ చేస్తూ లోపలకు అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, టాయిలెట్ సౌకర్యాలను కూడా కల్పించినట్లు విద్యాధికారులు చెబుతున్నారు. కాగా పరీక్షా కేంద్రాల వద్ద ఎవ్వరూ గుమికూడి ఉండకుండా పోలీస్ శాఖా పరంగా 144 సెక్షన్ ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిదిన్నరకు పరీక్ష ప్రారంభం కాగా మధ్యాహ్నం పన్నెండున్నర వరకు విద్యార్థులు పరీక్షను రాశారు.

# విద్యార్థులను కలిసిన ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 21: పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -2కు చెందిన విద్యార్థులను సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేకంగా కలిసారు. పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పరీక్ష సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా పాటించవలసిన నియమాలను వివరించి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎ.శశికళ, పూర్ణ చందర్ ఉన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి

**- ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ధర్మపురి, మార్చి 21: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తుతం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత పాలకులు నిరుపేద ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా కార్పొరేషన్ చైర్మన్ గా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కాల్వ సుజాతను చైర్మన్ గా నియమించడం అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు. దీనికిగాను తెలంగాణ రాష్ట్ర నిరుపేద ఆర్యవైశ్యులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ సర్కార్ కు రుణపడి ఉంటామని అన్నారు. అలాగే ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు సరైన నిధులు కేటాయించి ఆదుకోవాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద ఆర్యవైశ్య యువకులకు ప్రాధాన్యత కల్పించి, రుణ సాయం అందించాలని కోరారు.

# ఆదర్శవంతమైన గ్రామంలో ఎదురు తిరిగిన అన్నదాత

**- రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా బ్యాంకు ముందు బైఠాయింపు..**

**- రుణమాఫీ, రైతు భరోసా జమ చేయాలని రాస్తారోకో..**

**- అసెంబ్లీ ముట్టడికి లక్ష్మీపూర్ రైతులు ఏకగ్రీవ తీర్మానం..**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, మార్చి 21 : రాష్ట్రంలోనే పంటల సాగులో మెలకువలు అధిక దిగుబడి, పంట ఉత్పత్తుల మార్కెటింగ్ లాంటి అనేక పద్ధతుల మెలకువలో ఆదర్శవంతమైన గ్రామంగా పేరు గాంచిన జగిత్యాల జిల్లా రూరల్ మండలం లక్ష్మీపూర్ రైతులు రుణమాఫీ,పూర్తి కాలేదని,రైతు భరోసా నిధులు వెంటనే ఖాతాలో జమ చేయాలని కోరుతున్న నేపథ్యంలో ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో విసుగుచెందారు.. దీంతో ప్రభుత్వ జాప్యానికి ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామంలోని బ్యాంకు ముందర బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం రోడ్డుపై బైఠాయించారు.. రుణమాఫీ కానీ రైతులకు వెంటనే మాఫీ అయ్యేలా చేయాలని పసుపు మద్దతు ధర చెల్లించాలని,రైతు భరోసా నిధులు వెంటనే ఖాతాలో జమ చేయాలని కోరుతూ ఈనెల 24న అసెంబ్లీ ముట్టడికి గ్రామంలోని రైతులందరూ తరలి వెళ్లాలని రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా తీర్మానం చేసుకున్నారు.. నిరసన కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు.. రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా,రైతాంగం ఎదుర్కొంటున్న పసుపు కు మద్దతు ధర,వందశాతం రుణమాఫీ అమలు,రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.. అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతున్న అన్నదాత రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు,ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆగ్రహించిన రుణమాఫీ కాని రైతులు.. నేను సైతం అంటూ ఎవరికివారు నడుం బిగించి పోరాటడానికి సిద్ధమవుతున్నారు.. పంట పండించడమే కాదు తాము తలుచుకుంటే ప్రభుత్వ మెడలు వంచగలమని నిరూపించడానికి రాజధాని వేదికగా మరో పోరాటానికి సిద్ధమై చలో రాజధాని కి రైతన్న అనే నినాదంతో ముందుకు సాగుతు..రైతులకు ఇచ్చిన హామీలను హామీలులో జాప్యానికి నిరసనగా ఏకమవుతున్నారు.మద్దతివ్వాలని రైతు సంఘాలకు వినతి నేను సైతం అంటూ రైతులంతా ఏకం..ప్రభుత్వం మాట తప్పిందని ఆగ్రహం..మాఫీ అయ్యేదాకా పోరాడుతామని హెచ్చరిక..రుణమాఫీ ధోకాపై ఆగ్రహం.రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో చలో అసెంబ్లీ ముట్టడి నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న రుణమాఫీ కాని రైతులు ఏకమవుతున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలంటూ పిలుపు వైరల్‌గా మారింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నారు.

# సినిమా న్యూస్



## సైలెంట్ గా మొదలుపెట్టిన చైతన్య



అక్కినేని నాగచైతన్య తండేల్ సినిమాతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లవ్ స్టోరీలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించగా, గీతా ఆర్ట్స్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. గత కొన్ని సినిమాలుగా సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్న చైతన్య తండేల్ సక్సెస్ తో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చాడు. ప్రస్తుతం తండేల్ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న నాగ చైతన్య తన తర్వాతి సినిమాను ఇప్పటికే విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో ఫిక్స్ చేసుకున్న విషయం తెలిసిందే. చైతన్య కెరీర్లో 24వ సినిమాగా ఇది తెరకెక్కుతుంది. %చీజ%24 టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమా ను గతేడాది చైతూ బర్త్ డే సందర్భంగా కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. పోస్టర్ ను బట్టి సినిమా మైథలాజికల్ థ్రిల్లర్ అని అందరికీ అర్థమైంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా షూటింగ్ సైలెంట్ గా మొదలైనట్టు తెలుస్తోంది. ఇటీవలే సినిమాను మొదలుపెట్టి నాలుగు రోజుల పాటూ షూటింగ్ కూడా చేశారట. త్వరలోనే మరో %చీజ%24కు సంబంధించిన మరో షెడ్యూల్ మొదలుకానున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏడాది చివరకు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారట. ఈ మూవీకి వృషకర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారని ఇన్ సైడ్ టాక్. దీంతో పాటూ మరికొన్ని టైటిల్స్ ను కూడా కార్తీక్ ఈ సినిమా కోసం అనుకుంటున్నాడట. విరూపాక్ష సినిమాకు మ్యూజిక్ అందించిన అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు కూడా సంగీతం అందించనున్నాడు. భారీ బడ్జెట్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో రూపొందనున్న ఈ సినిమాకు శ్యామ్ దత్ సినిమాటోగ్రఫీ అందించనుండగా, సినిమా షూటింగ్ అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో జరగనున్నట్టు తెలుస్తోంది.

## హిట్ ప్రాంచైజీ లో ఫ్లాప్ బ్యూటీ అయితే ఒప్పుకోం!





బాలీవుడ్ బ్లాక్ బస్టర్ రేస్ ప్రాంచైజీ నుంచి 'రేస్–4' రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. సైఫ్ అలీఖాన్, సిద్దార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలకు దాదాపు ఖాయమైంది. ఇక హీరోయిన్ గా మెయిన్ లీడ్ కు రకుల్ ప్రీత్ సింగ్ ను కూడా ఖరారు చేసినట్లు వార్త లొస్తున్నాయి. అయితే ఈ ప్రచారం సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్నే రేపుతుంది. హిట్ ప్రాంచైజీకి ఫ్లాప్ బ్యూటీ దేని కంటూ రేస్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేస్ రెండు భాగాల్లో నటించిన హీరోయిన్లు దీపికా పదుకొణే, కత్రినా కైఫ్ , డైసీ షా , జాక్వెలిన్ కంటే రకుల్ ఉత్తమమా అంటూ అభిప్రాయ పడుతున్నారు. రకుల్ స్థానంలో కృతిసనన్ తీసుకుంటే బాగుంటుందంటున్నారు. హీరోయిన్ విషయంలో మేకర్స్ నిర్ణయాన్ని మార్చుకుని ఫాంలో ఉన్న బ్యూటీలను పరిశీలించాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కియారా అద్వాణీ, అలియాభట్ లాంటి భామల పేర్లు కూడా సజ్జెస్ట్ చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్, అనీల్ కపూర్ లాంటి స్టార్ నటుల మధ్య ఆ రేంజ్ ఉన్న భామలైతేనే బాగుంటుందని నెటిజనుల అభిప్రాయంగా తెలుస్తుంది. మరి ఈ విషయంలో మేకర్స్ పునరాలొచిస్తారా? లేదా? అన్నది చూడాలి. ఇప్పటికే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న రమేష్ తౌరానీ ప్రాజెక్ట్ కి సంబంధించిన కొన్ని విషయాలు కూడా పంచుకున్నారు. సైఫ్ అలీఖాన్ ఎంట్రీ పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. రెండు భాగాల్ని మించి 'రేస్ –4'ని మరింత ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఈ ప్రాజెక్ట్ ని టేకప్ చేస్తున్న దర్శకుడి వివరాలు మాత్రం గోప్యంగా ఉంచారు. దర్శకుడు ఎవరు? అన్నది ఇంకా ఎక్కడా ఎలాంటి లీక్ ఇవ్వలేదు. కానీ ఈ ఏడాది మాత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సన్నాహాలు చేస్తున్నారు.


## సమ్మర్ హీట్ పెంచేస్తున్న ఈ బ్యూటీని చూసారా?



వేసవి తాపం అంతకంతకు పెరుగుతోంది. ప్రతి సంవత్సరం భూమిపై 4 డిగ్రీల అదనపు ఉష్ణోగ్రత పెరుగుతోందని ఆందోళనకర రిపోర్టులు అందుతున్నాయి. భారతదేశంలో 40డిగ్రీల నుంచి 50 డిగ్రీల సెల్సియస్ కి ఉష్ణోగ్రత పెరుగుతోందనే భయాందోళనలు ఉన్నాయి. అయితే ఈ పరిస్థితి రావడానికి ముందే, సమ్మర్ ని మరిగిస్తోంది బాలీవుడ్ బ్యూటీ సోనమ్ బజ్వా. సోషల్ మీడియాల్లో నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో మంటలు పెట్టే ఈ బ్యూటీ ఈ వేసవిని స్పెషల్ లుక్ తో మరిగించింది. బ్రాలెట్ – బ్యాగీ డెనిమ్‌లలో సోనమ్ బజ్వా ఉబెర్ కూల్ స్టైల్ గుబులు రేపుతోంది. సోనమ్ బజ్వా అందరి దృష్టిని ఆకర్షించడం ఇప్పుడే కొత్తేమీ కాదు. చిట్టి పొట్టి గౌన్ లతో కుర్రకారు గుండె గిల్లడంలో, పొట్టి నిక్కర్లు బికినీల్లో వేడెక్కించడంలోను ఈ అమ్మడు ఎప్పుడూ స్పీడ్ గా ఉంటుంది. ప్రస్తుతం వేసవి కోసం స్పెషల్ లుక్స్ తో చెలరేగిపోతోంది. తాజాగా రిలీజ్ చేసిన బ్లాక్ అండ్ వైట్ చిక్ సమ్మర్ లుక్ వైరల్ గా మారుతోంది. సమ్మర్ స్టైల్ ని ఎలివేట్ చేస్తూ క్లాసిక్ డెనిమ్ లుక్ లో బజ్వా అద్భుతంగా కనిపిస్తోంది. తెల్లటి బ్యాగీ షర్ట్, మోనోక్రోమ్ బ్రాలెట్‌ను ఈ భామ ధరించింది. బ్యాగీ డెనిమ్‌లో సోనమ్ బజ్వా కూల్ గర్ల్ స్టైల్ హీట్‌ను మరింత పెంచేస్తోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. పంజాబీ పరిశ్రమ నుంచి బాలీవుడ్ కి వచ్చిన సోనమ్ బజ్వా తదుపరి సనమ్ తేరి కసమ్ ఫేం హర్షవర్ధన్ రాణే సరసన నటించనుంది. హౌస్‌ఫుల్ 5 లోను బజ్వా నటిస్తోంది. ఇప్పటికే తన పాత్ర షూటింగ్ పూర్తి చేసింది. ఇప్పుడు హర్షవర్ధన్ రాణే రొమాంటిక్ చిత్రం దీవానియాత్‌లో నటించడానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక ఉద్వేగభరితమైన ప్రేమకథ. దీనికి మిలాప్ జవేరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేమ, బ్రేకప్, మ్యూజిక్ ఇవన్నీ ఈ సినిమాను మరో స్థాయికి చేరుస్తాయని మిలాప్ నమ్ముతున్నారు.

## బాబోయ్ కియారా... ఆలియా కంటే ఎక్కువ!

సౌత్ హీరోయిన్స్ పారితోషికంతో పోల్చితే నార్త్ హీరోయిన్స్ ముఖ్యంగా బాలీవుడ్ సినిమాల హీరోయిన్స్ పారితోషికం చాలా ఎక్కువగా ఉంటుంది. గత దశాబ్ద కాలంగా బాలీవుడ్ హీరోయిన్స్ పారితోషికం భారీగా పెరుగుతూనే వస్తోంది. సౌత్‌లో హీరోల పారితోషికం వందల కోట్లు ఉంటుంది. కానీ హీరోయిన్స్ పారితోషికం రూ.5 కోట్లు ఉంటే చాలా పెద్ద విషయం అన్నట్లు ఉండేది. కానీ ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో ఉత్తరాది ముద్దుగుమ్మలు నటిస్తున్న కారణంగా వారికి భారీ పారితోషికం ఇవ్వాల్సి వస్తుంది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో ఆలియా భట్ చిన్న పాత్రలో నటించినప్పటికీ ఏకంగా రూ.9 కోట్ల పారితోషికంతో పాటు, ఇతర అలవెన్స్‌లు అన్ని కలిపి మరో కోటి రూపాయలు ఇచ్చారని టాక్. ఇప్పటి వరకు సౌత్‌లో ఆలియా పారితోషికం గురించి చర్చ జరుగుతూ ఉండేది. ఇక మీదట కియారా అద్వానీ పారితోషికం గురించి చర్చ జరగనుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ కియారా అద్వానీ హిందీ సినిమాలతో పాటు వరుసగా సౌత్ సినిమాలను చేస్తుంది. ఇటీవల రామ్ చరణ్‌తో కలిసి శంకర్ దర్శకత్వంలో రూపొందిన గేమ్ ఛేంజర్ సినిమాతో కియారా అద్వానీ వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. గేమ్ ఛేంజర్ సినిమాలో నటించేందుకు గాను కియారా అద్వానీ దాదాపుగా రూ.5 కోట్ల పారితోషికం తీసుకుంది అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. అంతకు ముందు టాలీవుడ్‌లో కియారా అద్వానీ భరత్ అనే నేను, వినయ విధేయ రామ సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలకు భారీ పారితోషికం అందుకుంది. ఇప్పుడు కన్నడ మూవీ టాక్సిక్‌లో యశ్‌కి జోడీగా నటిస్తుంది. గోవా డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో పాన్ వరల్డ్ మూవీగా రూపొందుతున్న యశ్ 'టాక్సిక్' మూవీలో కియారా అద్వానీ నటిస్తోంది. గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో కేవిన్ ప్రొడక్షన్స్‌తో కలిసి యశ్ నిర్మిస్తున్న ఈ సినిమాలో నటిస్తున్నందుకు గాను కియారా అద్వానీ ఏకంగా రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. సౌత్ సినిమాల్లో నటించిన హీరోయిన్ ఈ స్థాయి పారితోషికం అందుకోవడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. టాక్సిక్ సినిమాలో



కియారా అద్వానీ పాత్రకు ఉన్న ప్రాముఖ్యతతో పాటు, ఆమె ఎక్కువ డేట్లు ఇవ్వాల్సి ఉన్న కారణంగా నిర్మాతలు ఆ స్థాయి పారితోషికం ఇచ్చేందుకు ఓకే చెప్పి ఉంటారు అనేది కన్నడ సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. ఇటీవల కన్నడ మీడియా వర్గాల్లో కియారా అద్వానీ రెమ్యూనరేషన్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. టాక్సిక్ సినిమాతో పాటు కియారా అద్వానీ బాలీవుడ్ 'వార్ 2' సినిమాలోనూ నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ ఏడాదిలోనే ఈ రెండు భారీ చిత్రాలతో కియారా అద్వానీ రాబోతుంది. గత ఏడాదిలో కియారా అద్వానీ గర్భవతి కావడంతో కొన్ని నెలల పాటు విశ్రాంతి తీసుకుంది. గత నెలలో కియారా అద్వానీ తన మొదటి బేబీకి జన్మనిచ్చింది. అతి త్వరలోనే కియారా అద్వానీ కెమెరా ముందుకు రానుంది. ఇప్పటికే కమిట్ అయి మధ్యలో ఉన్న సినిమాల షూటింగ్‌ను పూర్తి చేయడం కోసం ఏప్రిల్ లేదా మే నెలలో షూటింగ్స్‌కు హాజరు అయ్యేందుకు కియారా అద్వానీ నిర్మాతలకు ఓకే చెప్పిందని సమాచారం అందుతోంది. టాక్సిక్ సినిమా షూటింగ్‌లో కియారా అద్వానీ పాల్గొనాల్సి ఉంది. త్వరలోనే ఆమె కాంబో సీన్స్‌ను చిత్రీకరించేందుకు గాను దర్శకురాలు గీతూ మోహన్ దాస్ వెయిట్ చేస్తున్నారు. టాక్సిక్ సినిమా హిట్ అయితే కియారా అద్వానీ పారితోషికం మరింత పెరిగిన ఆశ్చర్యం లేదు.



# వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అవగాహన కల్పించాలి

## - అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 21: వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగలడానికి గల ప్రధాన కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టి, ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. సమావేశంలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల వాల్ పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజలు సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య పరంగా వడదెబ్బ నుండి సురక్షితంగా ఉండడంతో పాటు ప్రాణ నష్టాలను తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా వేడిని తట్టుకోలేని చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటలకు బయటికి రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దని, చేయాల్సి వస్తే ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి తెలిపారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులు, ఎండ తగలకుండా తల కవరయ్యే విధంగా టోపి, కండువా, గొడుగు లాంటివి ధరించాలని అన్నారు. ఉపాధి హామీ పదకం పనులు జరిగే ప్రాంతాల్లోకూలీలకు నీడ సౌకర్యం, ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏదేని అస్వస్థతకు గురైతే అలసత్వం వహించగా తక్షణ వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. నిల్వ పదార్థాలు తినొద్దని, సాధ్యమైనంత వరకు బయటి పదార్థాలు, వేపుళ్ళు వంటివి తగ్గించుకోవాలన్నారు. అత్యవసర సేవలకు 108, 102 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. రక్షణ చర్యలపై కార్మికులకు, వాహన డ్రైవర్లుకు, ఆయా శాఖల సిబ్బందికి, తద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పశువుల సంరక్షణ కూడా చాలా ముఖ్యమని వాటిని ఎండ నుండి కాపాడుకోవాల్సిన భాద్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, డిపిఓ నారాయణరావు, ఎన్సీడీ పిఓ డా రవి రాథోడ్, రవాణాశాఖ అధికారి మహ్మద్ సంధాని, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సహాయ కార్మిక అధికారి వినోద, సిపిఓ బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, డా.ఉమాదేవి, డా సందీప్, డా శ్రీకాంత్, డా ప్రవీణ్ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించేలా కృషి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - ఆర్‌బిఎస్‌కేలు వేసవి కాలంలో అంగన్వాడి కేంద్రాలలో పర్యటించాలి
### - ఏప్రిల్ నెలలో బీ.పి, మధుమేహం వ్యాధిగ్రస్తులకు
### - జీవన విధానం మార్పు పై అవగాహన కల్పన
### - టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు
### - వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, మార్చి 21: జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, క్షయ శిబిరం, ఏన్.సి.డి సర్వే చాలా బాగా జరిగిందని కలెక్టర్ అభినందించారు. గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు నమోదు కాని గ్రామాలలో కూడా పర్యటించి టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రామాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తించేందుకు చేపట్టిన సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధు మేహం వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్ నెలలో జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉన్న నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తూ అక్కడి పిల్లల ఎదుగుదలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వేసవి కాలంలో వడ గాల్పుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రచారం చేయాలని అన్నారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వైద్య శాఖ అధికారులు స్థానిక మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అందే పాలాటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, మార్చి 21: మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవోలు, సంబంధిత తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలాలలో ఉన్న ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.యూ.పి కార్యక్రమంలో జరిగిన పొరపాట్ల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమం కింద జిల్లా మండల స్థాయిలలో మనకు వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలపై ఉన్న కోర్ట్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ భూ సమస్యలపై మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రత్యేక నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, కోర్టు కేసులు, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వ భూముల సంరక్షణ, ఎల్.ఆర్.యూ.పి సవరణ వంటి పనులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.

# నర్సింగ్ తరగతులుకు తాత్కాలికంగా ఆయుష్ భవనం కేటాయించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 21: నర్సింగ్ విద్యార్థులకు తరగతులు నిర్వహణకు తాత్కాలికంగా ఆయుష్ భవనం వినియోగించడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్‌సీ, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్థులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం గురించి కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ్ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి

# హామీ ఇచ్చిన హెచ్‌ఎంటి

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 21: హెచ్‌ఎంటి కార్మికుల సమస్యల సత్వర పరిష్కారానికి కంపెనీ యాజమాన్యం హామీ ఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి జీడిమెట్లలోని హెచ్‌ఎంటి కంపెనీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన యూనియన్ నాయకులతో శుక్రవారం యజమాన్యం ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. పరిచయ కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ యాజమాన్యంతో జరిగిన చర్చల్లో కార్మికుల సమస్యలతో పాటు రిటైర్డ్ కార్మికుల బకాయిల విషయం కూడా హెచ్‌ఎంటి కంపెనీ యజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యల పట్ల హెచ్‌ఎంటి. కంపెనీ యజమాన్య సభ్యులు సానుకూలంగా సత్వరంగా పరిష్కారించడానికి హామీ ఇచ్చినట్లు అయన వెల్లడించారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్స్, కార్మికులతో కలిసి హెచ్.ఎం.టి. కంపెనీని పర్యవేక్షించి. కార్మికుల సమస్యలు అయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూనియన్ లీడర్స్, కార్మికులు కూన శ్రీశైలం గౌడ్‌ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంటి కంపెనీ జిఎంరాజ బాబు, జెజిఎం షాహిన్, హెచ్ఆర్ కార్తీక్, యూనియన్ లీడర్, జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్, రతన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ నరసింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, ట్రెజరర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com